జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.


ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ గురువారం 25 జూన్ 2026 సంపుటి : 01 సంచిక :161 పేజీలు : 12 వెల : 3/- PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం. మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం : నిర్జల ఏకాదశి, సూర్య చంద్రుల సమయాలు : సూర్యోదయం : 5:28 సూర్యాస్తమయం : 6:32 - చంద్రోదయం : 2:48 చంద్రాస్తమయం : 2:25 , పంచాంగం : తిథి : శుద్ధ ఏకాదశి రా. 9:04 వరకు, తర్వాత ద్వాదశి, నక్షత్రం : స్వాతి రా. 6:08 వరకు, తర్వాత విశాఖ, యోగం : శివం మ. 1:13 వరకు, తర్వాత సిద్ధం, కరణం : వణిజ ఉ. 8:34 వరకు, తర్వాత భద్ర రా. 9:04 వరకు, తర్వాత బవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# కృష్ణా జిల్లాలో పారిశ్రామిక విప్లవం

- రూ.1,112 కోట్ల పెట్టుబడులతో 3 భారీ పరిశ్రమలు
- అవిభక్త కృష్ణా జిల్లాలో పారిశ్రామిక వృద్ధి దిశగా అడుగులు
- జయంతిపురంలో రక్షణ రంగానికి సంబంధించిన మందుగుండు సామగ్రి తయారీ కేంద్రం
- ప్రజలకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు



## విద్యార్థులను ఉగ్రవాదులంటారా?

- వెంటనే రాజీనామా చేయాల్సిందే'
- ధర్మేంద్ర ప్రధాన్‌పై ఖర్గే ఫైర్
- నీట్ పేపర్ లీక్ నిరసనలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి వ్యాఖ్యలపై రాజకీయ దుమారం
- లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపణ
- విద్యార్థుల గొంతును అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని కేంద్రంపై విమర్శలు

# జొన్నగిరి.. ఇక సువర్ణగిరి

- ఏడాదికి 400 కేజీల నుంచి 2 టన్నుల వరకూ బంగారం ఉత్పత్తి
- గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరికి పూర్వ వైభవం
- బంగారం శుద్ధి కర్మాగారంన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది
- ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు
- అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా?



**తుగ్గలి**

గోల్డ్ మైనింగ్‌తో జొన్నగిరిలో పూర్వ వైభవానికి శ్రీకారం చుట్టామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో బుధవారం బంగారం శుద్ధి కర్మాగారాన్న సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాయలసీమను రతనాల సీమగా మార్చడం జొన్నగిరి నుంచే ప్రారంభమవుతుంది. ఈ ప్రాంతాన్ని గతంలో సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి నాలుగో రాజధాని ఇది. జొన్నగిరిని సువర్ణగిరిగా మార్చుకుందామా? వందల ఏళ్ల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. - మిగతా3లో



### వైసీపీ హయాంలో నిర్వీర్యమైన

# క్రీడా వ్యవస్థను పునరుద్ధరించాం


- రెండేళ్లలో క్రీడలు, యువజన రంగాల్లో విప్లవాత్మక మార్పులు
- గ్రామీణ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడలకు ప్రోత్సాహం
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో క్రీడాలు యువజన సేవల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చాం



## మోదీ కేబినెట్‌లో భారీ మార్పులు?

- త్వరలోనే భారీ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు జాతీయ రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం
- ంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులపై బీజేపీ అధిష్ఠానం అంతర్గతంగా విస్తృత కసరత్తు చేస్తున్నట్లు సమాచారం
- మరికొందరు మంత్రులను కూడా రాజీనామా చేయాలని పార్టీ నాయకత్వం కోరే అవకాశముందన్న ఊహాగానాలు
- కేంద్ర మంత్రివర్గంలో దాదాపు 38 మంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండే అవకాశం ఉందని ప్రచారం

## ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఆహ్వానం



- స్వయంగా లేఖ రాసిన ఇరాన్ అధ్యక్షుడు!
- ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఇరాన్ ఆహ్వానం!
- అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాసిన వైనం
- జులై 4 నుంచి అంత్యక్రియల కార్యక్రమాలు
- జులై 9న మష్హాద్‌లో ఖననం

# వచ్చే మూడేళ్లూ విద్యుత్ ఛార్జీలు పెంచం

- మంత్రి గొట్టిపాటి రవికుమార్
- కూటమి రెండేళ్ల పాలనలో విద్యుత్‌శాఖ ప్రగతిని విడుదల చేసిన మంత్రి గొట్టిపాటి
- ప్రభుత్వం వచ్చాక విద్యుత్ శాఖ పరిస్థితిపై శ్వేతపత్రం ఇచ్చాం
- ఈ రెండేళ్లలో ఒక్క రూపాయి కరెంట్ ఛార్జీలు పెంచలేదు



**అమరావతి**

రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచకుండా పరిపాలన చేస్తామని ప్రకటించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం తొలిసారి ట్రూడౌన్‌ను అమలు చేసిందని గుర్తు చేశారు. ఇప్పటి వరకు మూడు డిస్కంల పరిధిలో 1.5 లక్షల కనెక్షన్లు అందించామని తెలిపారు. విద్యుత్ శాఖపై 2 సంవత్సరాల ప్రగతి నివేదికను - మిగతా3లో

# సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం



- నా వ్యాఖ్యలను వక్రీకరించి దుష్ప్రచారం చేయడం తగదు
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
- నా వ్యాఖ్యల ఉద్దేశాన్ని పూర్తిగా పక్కనబెట్టి కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాను
- నేను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడిని

**అమరావతి**

సాయిబాబా ఆలయాల విషయంలో నేను చేసిన వ్యాఖ్యలను కొంతమంది వక్రీకరించి, సాయిబాబా భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేయడం బాధాకరం అని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. నా వ్యాఖ్యల ఉద్దేశాన్ని పూర్తిగా పక్కనబెట్టి కొన్ని మీడియా సంస్థలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాను. నేను వ్యక్తిగతంగా సాయిబాబా భక్తుడిని. ప్రతిరోజూ - మిగతా3లో

## ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా..?

- ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం
- రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ వెకేషన్ బెంచ్ ఆదేశాలు



# ‘విద్యార్థులను ఉగ్రవాదులంటారా?

నీట్ పేపర్ లీక్?కు సంబంధించి విద్యార్థులు చేపట్టిన నిరసనలపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలు తీవ్రచర్చకు దారితీశాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై, విద్యాశాఖ మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన ప్రభుత్వం ఇప్పుడు ప్రశ్నించే వారిని ఉగ్రవాదులుగా ముద్ర వేస్తోందని ఆరోపించారు.

ఎక్స్‌లో స్పందించిన ఖర్గే, కేంద్ర ప్రభుత్వ హయాంలో అనేక పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. “90 పేపర్ లీక్‌లు జరిగాయి. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింది. నీట్ పేపర్ లీక్ ఘటనతో 20 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఎన్నో కుటుంబాలు తీవ్ర వేదనను అనుభవిస్తున్నాయి. అయినా విద్యాశాఖ మంత్రి తన పదవిని అంటిపెట్టుకుని ఉండటమే కాకుండా, విద్యార్థుల గొంతును ఉగ్రవాదుల గొంతుగా అభివర్ణిస్తున్నారు” అని ఖర్గే విమర్శించారు.

**విద్యార్థుల విషయంలోనూ అదే ధోరణి: ఖర్గే**

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిని దేశద్రోహులుగా చిత్రీకరించడం బీజేపీ నేతలకు అలవాటైందని కూడా ఆయన ఆరోపించారు. గతంలో రైతుల ఉద్యమాల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతులను ఆందోళన జీవులు, పరాన్న జీవులు అంటూ వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. ఇప్పుడు విద్యార్థుల విషయంలోనూ అదే ధోరణి కొనసాగుతోందని అన్నారు. “విద్యార్థుల స్వరం దేశవ్యాప్తంగా మరింత బలంగా వినిపిస్తుంది. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే”



అంటూ ఖర్గే డిమాండ్ చేశారు. ఇదే అంశంపై సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కూడా మండిపడ్డారు. జంతర్ మంతర్‌లో విద్యార్థులు నిర్వహిస్తున్న నిరసనల సందర్భంగా విద్యాశాఖ మంత్రి వారిని ఉగ్రవాదుల బీ–టీమ్‌గా అభివర్ణించారని ఆరోపించారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్‌ను కూడా ఆయన సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. “విద్యార్థుల ఆత్మహత్యలకు న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అలాంటి మమ్మల్ని ఉగ్రవాదుల బీ–టీమ్ అంటున్నారు. దేశ యువతను ఉగ్రవాదులుగా పిలిచే హక్కు ఎవరికీ లేదు. మేము ఉగ్రవాదులు కాదు. దేశభక్తి సర్టిఫికెట్లు మీలాంటి వారి నుంచి మాకు అవసరం లేదు” అని దీప్కే తీవ్రంగా స్పందించారు. మరో పోస్టులో ఆయన మరింత ఘాటుగా స్పందించారు. “మమ్మల్ని ఉగ్రవాదులంటున్నారు. కానీ విద్యార్థుల మరణాలకు బాధ్యత వహించాల్సింది ఎవరో దేశ ప్రజలకు తెలుసు” అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, ధర్మేంద్ర ప్రధాన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో జంతర్‌మంతర్ వద్ద తన రాజీనామా కోరుతూ జరుగుతున్న నిరసనలపై స్పందించారు. ప్రజాస్వామ్యంలో తిరస్కరణకు గురైన కొన్ని శక్తులు మారువేషంలో వచ్చి వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. దేశాన్ని విభజించాలనుకునే వారి కోసం నినాదాలు చేస్తున్నవారే ఈ నిరసనల వెనుక ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలే ప్రస్తుతం వివాదానికి కేంద్రబిందువయ్యాయి.

**ఎంతటి అహంకారానికి నిదర్శనం?: కేజ్రీవాల్**

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై కేంద్ర మంత్రిని విమర్శించారు. “పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న అమాయక విద్యార్థులు దేశాన్ని విభజించాలనుకుంటున్నారా? వారి భవిష్యత్తును నాశనం చేస్తూ దేశాన్ని కాపాడుతున్నామని చెప్పడం ఎంతటి అహంకారానికి నిదర్శనం?” అంటూ ఎక్స్‌లో ప్రశ్నించారు. కాగా, నీట్–యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో దేశవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ వివాదం మధ్యే జూన్ 21న నిర్వహించిన రీ–ఎగ్జామినేషన్ దేశవ్యాప్తంగా, అలాగే విదేశాల్లోని 14 కేంద్రాల్లో పూర్తైంది. అయితే పరీక్షల నిర్వహణ, పారదర్శకత, విద్యార్థుల భవిష్యత్తుపై ఇంకా అనేక ప్రశ్నలు మిగిలే ఉన్నాయని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. నీట్ పేపర్ లీక్ అంశం ఇప్పుడు కేవలం పరీక్షల పరిమితిని దాటి రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది.

# మోదీ కేబినెట్‌లో భారీ మార్పులు?

**న్యూఢిల్లీ:** కేంద్ర మంత్రివర్గంలో త్వరలోనే భారీ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు జాతీయ రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్‌లో మార్పులు, చేర్పులపై బీజేపీ అధిష్ఠానం అంతర్గతంగా విస్తృత కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్ రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో మరికొందరు మంత్రులను కూడా రాజీనామా చేయాలని పార్టీ నాయకత్వం కోరే అవకాశముందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సమాచారం మేరకు.. కేంద్ర మంత్రివర్గంలో దాదాపు 38 మంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. పనితీరు ఆశించిన స్థాయిలో లేని మంత్రులకు ఉద్వాసన పలుకుతూ, ఎన్నికల దృష్ట్యా కీలక రాష్ట్రాలకు చెందిన ఎంపీలకు మంత్రి పదవులు కట్టబెట్టే వ్యూహాన్ని బీజేపీ అమలు చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఏడాది చివర్లో పంజాబ్, యూపీ, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, గోవా రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పెంచే దిశగా నిర్ణయాలు ఉండొచ్చని తెలుస్తోంది. అలాగే మోదీ కేబినెట్‌లో చాలా కాలంగా కొనసాగుతున్న కొందరు సీనియర్ మంత్రులను తప్పించి, యువతకు, ముఖ్యంగా జెన్–జీ తరం నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచనలో పార్టీ అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం. యువ ఓటర్లను ఆకర్షించే లక్ష్యంతో కొత్త తరానికి చెందిన నాయకులను మంత్రివర్గంలోకి తీసుకురావాలని భావిస్తున్నట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. మంత్రి పదవుల రేసులో పలు పేర్లు వినిపిస్తున్నాయి. శ్రీకాంత్ షిండే, ఈటల రాజేందర్, డీకే



అరుణ, కకోలీ ఘోష్, తదితర నేతలకు అవకాశాలు ఇవ్వనున్నట్టు ప్రచారం జరుగుతోంది. తెలంగాణ నుంచి కూడా పలు కీలక మార్పులు ఉండొచ్చని సమాచారం. ఇక ఇతర పార్టీల నుంచి బీజేపీలో చేరిన ఎంపీలకు(రాఘవ్ చద్దా, టీఎంసీ నుంచి పలువురు, మహారాష్ట్ర నుంచి కొందరు) కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల నుంచి వచ్చిన నేతలకు ప్రాధాన్యత ఇచ్చే దిశగా చర్చలు జరుగుతున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

గతంలో మోదీ 2.0 ప్రభుత్వ హయాంలో జరిగిన మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో 12 మంది మంత్రులు రాజీనామా చేయగా, పలువురికి పదోన్నతులు లభించాయి. దాదాపు 30 మంది కొత్త వారికి మంత్రివర్గంలో చోటు దక్కింది. అదే తరహాలో ఈసారి కూడా భారీ మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే, కేంద్ర ప్రభుత్వం లేదా బీజేపీ అధిష్ఠానం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న ప్రచారాలపై ఆసక్తి నెలకొంది. రాజకీయంగా కీలకమైన రాష్ట్ర ఎన్నికల ముందు జరిగే ఈ పునర్వ్యవస్థీకరణ దేశ రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీయనుంది.

# భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

**ముంబై :** ఇరాన్–ఇజ్రాయెల్–అమెరికా యుద్ధం యావత్ ప్రపంచాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేసింది. చమురు సరఫరాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి మూతపడడంతో ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల పైకి చేరి, ఇంధన, వాణిజ్య సంక్షోభం తలెత్తేలా కనిపించింది. కానీ తాజాగా అమెరికా– ఇరాన్ మధ్య జరిగిన శాంతి ఒప్పందంతో చమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వ77.39 డాలర్లు వద్ద ట్రేడ్ అవుతుంటే.. డబ్ల్యూటీఐ క్రూడ్ ధర బ్యారెల్‌కు సుమారు వ73.57 వద్ద ట్రేడ్ అవుతోంది.అయితే ప్రస్తుతం హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకోవడంతో, ప్రపంచవ్యాప్తంగా చమురు నిల్వలు అవసరానికి మించి పెరిగిపోతాయని మార్కెట్లు అంచనా వేస్తున్నాయి. రాబోయే రెండేళ్లలో ప్రపంచ చమురు సరఫరా, డిమాండ్ కంటే చాలా వేగంగా పెరుగుతుందని, తద్వారా 2027 నాటికి చమురు మిగులు ఏర్పడుతుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ పేర్కొంది. పశ్చిమ ఆసియాలో జరిగిన యుద్ధం కారణంగా రోజుకు 14 మిలియన్ బ్యారెళ్ల (ఎజూట) చమురు ఉత్పత్తి నిలిచిపోయిందని ఎఇం అంచనా వేసింది.క్రిస్టల్ ఎనర్జీ గ్లోబల్ అడ్వైజర్ క్రిస్టాఫ్ రూహ్లా అభిప్రాయం ప్రకారం.. 2027 నాటికి ప్రపంచ సరఫరా, డిమాండ్ కంటే రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 60 డాలర్ల కంటే కిందకు పడిపోయే అవకాశం ఉంది. దీని ప్రభావంతో భారత్‌లో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని గేట్‌వే హౌస్‌లో ఎనర్జీ, ఇన్వెస్ట్‌మెంట్ అండ్ కనెక్టివిటీ సీనియర్ ఫెలో అమిత్ భండారీ తెలిపారు. అయితే ఈ తగ్గదల అనేది తక్షణమే ఉండకోవచ్చని.. దానికి దాదాపు 5–6 నెలల సమయం పడుతుందన్నారు.అంతేకాదు రాబోయే రోజుల్లో ప్రపంచ ఇంధన మార్కెట్లలో భారీ మార్పులు రాబోతున్నాయని నిపుణులు అంటున్నారు. 2027 నాటికి ప్రపంచ చమురు సరఫరా రోజుకు సుమారు 8 మిలియన్




బ్యారెళ్లు పెరుగుతుందని, కానీ డిమాండ్ కేవలం 2 మిలియన్ బ్యారెళ్లు మాత్రమే ఉంటుందని అంచనా వేస్తున్నారు. దీని వల్ల ప్రపంచ మార్కెట్‌లో భారీ ఎత్తున చమురు మిగులు ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇది ప్రపంచ దేశాలకు ఎంతగానో ఉపశమనాన్ని కలిగిస్తోందని.. ఇది ధరలను తగ్గించడమే కాకుండా.. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ఏర్పడి కొరతను ఫుల్‌ఫిల్ చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు. అమెరికా–ఇరాన్ ఒప్పందం ఇలాగే కొనసాగితే గల్ఫ్ దేశాల నుండి చమురు ఎగుమతులు క్రమంగా పుంజుకుంటాయని ఎఇం భావిస్తోంది. శాశ్వత ఒప్పందం కుదిరి, ఇరాన్ ఎగుమతులపై ఆంక్షలు తొలగిపోతే, మరింత ముడి చమురు అంతర్జాతీయ మార్కెట్లలోకి వస్తుంది. ఇది సరఫరాను మరింత మెరుగుపరిచి, చమురు ధరలపై ఉన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావాన్ని తగ్గిస్తుందని పేర్కొంది

## ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా..?

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నుంచి పేరు తొలగించబడిన వారికి రేషన్ నిరాకరిస్తూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎస్ఐఆర్‌లో పేరు తీసేస్తే రేషన్ ఇవ్వరా అంటూ సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తంచేసింది. ఇది రాష్ట్ర పరిధిలోని ప్రత్యేక కారణాలతో కూడిన అంశం కాబట్టి.. ఆర్టికల్ 32 కింద నేరుగా సుప్రీంకోర్టుకు రాకుండా ముందుగా కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దాంతో పిటిషనర్ తరఫు న్యాయవాది ఎస్ ప్రసన్న తన పిటిషన్‌ను ఉపసంహరించుకుని హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. రేషన్ నిరాకరణ వివాదంపై కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛనిస్తూ జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ ఆదేశాలు జారీచేసింది.

## ఖమేనీ అంత్యక్రియలకు మోదీకి ఆహ్వానం


ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరుకావాలని భారత ప్రధాని మోదీని ఇరాన్ ఆహ్వానించినట్లు సమాచారం. ఈ మేరకు ఆ దేశ అధ్యక్షుడు పెజెష్కియాన్ స్వయంగా లేఖ రాసినట్లు తెలుస్తోంది. మరి దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. భారత్ ఇప్పటివరకు ఇరాన్–అమెరికా ఉద్రిక్తతల విషయంలో శాంతి, చర్చల ద్వారానే పరిష్కారం కావాలని తన వైఖరిని కొనసాగిస్తోంది. ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు జులై 4న ప్రారంభం కానున్నాయి. పలు దశల్లో జరిగే నివాళి కార్యక్రమాల అనంతరం జులై 9న ఆయన స్వస్థలమైన మష్హద్‌లో ఖననం చేయనున్నారు. తెహ్రాన్, ఖోమ్ నగరాల్లో కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫిబ్రవరిలో జరిగిన అమెరికా–ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో 86 ఏళ్ల ఖమేనీ మరణించినట్లు ఇరాన్ ప్రకటించింది. దాదాపు 36 ఏళ్ల పాటు ఆయన ఇరాన్‌కు సుప్రీం లీడర్‌గా సేవలందించారు. అంత్యక్రియలకు కోట్ల సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కార్యక్రమానికి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తరఫున కూడా ప్రతినిధి బృందం హాజరుకానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇరాన్ అధ్యక్షుడు తనను కూడా ఆహ్వానించారని షెహ్‌బాజ్ షరీఫ్ వెల్లడించారు.

## పాకిస్థాన్ గగనక్షేత్రంలోకి ప్రవేశించిన ఎయిర్ ఇండియా విమానం



**న్యూఢిల్లీ:** ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ–321 ఢిల్లీ– అమృత్‌సర్ విమానం.. పాకిస్థాన్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించింది. దీంతో కొంత ఉద్రిక్త క్షణాలు నెలకొన్నాయి. అయితే పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన తర్వాత రెండు దేశాల మధ్య సరైన సంబంధాలు లేని విషయం తెలిసిందే. సోమవారం రాత్రి ఎయిర్ ఇండియాకు చెందిన విమానం కొన్ని సెకన్ల పాటు పాక్ గగనతలంలోకి ప్రవేశించినట్లు తెలిసింది. ఈ ఘటనపై దర్యాప్తు చేపడుతున్నట్లు ఎయిర్ ఇండియా చెప్పింది. పాక్ వైమానిక క్షేత్రంలోకి ప్రవేశించిన విషయాన్ని పైలట్ గుర్తించాడని, పాకిస్థాన్ ఎయిర్ ట్రాఫిక్ అథారిటీ నుంచి పైలట్‌కు వార్నింగ్ మెసేజ్‌లు వచ్చినట్లు తెలిసింది. సోమవారం రాత్రి 9.18 నిమిషాలకు ఢిల్లీ నుంచి ఆ విమానం టేకాఫ్ తీసుకున్నది. అయితే అమృత్‌సర్‌లో 10.30 నిమిషాలకు ఆ విమానం ల్యాండ్ కావాలి. కానీ అనుకోకుండా ఆ విమానం పాక్ ఎయిర్‌స్పేస్‌లోకి ఎంటరైంది. ఆ సమయంలో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు శ్రీ గురు రామ్ దాస్ జీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మేనేజింగ్ అధికారి తెలిపారు. స్థానిక ఎయిర్ పోర్టు కంట్రోల్ రూమ్ ఆదేశాలతో ఆ విమానం ఢిల్లీకి తిరిగి వచ్చేసింది. మళ్లీ రెండు గంటల వ్యవధి తర్వాత టేకాఫ్ తీసుకుని ఆ రోజు రాత్రి 2.20 నిమిషాలకు అమృత్‌సర్ చేరుకున్నది. పాకిస్థాన్ ఎయిర్‌స్పేస్‌లో కనీసం రెండు కిలోమీటర్ల దూరం కూడా ఆ విమానం వెళ్లలేదని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ భూపేందర్ సింగ్ తెలిపారు.

## మేయర్‌కు ఊహించని అనుభవం.. మ్యాన్‌హోల్‌లో పడ్డ కార్మికుడు



ముంబై మేయర్ రీతూ తావ్డేకు ఊహించని అనుభవం ఎదురైంది. ముంబైవ్యాప్తంగా భారీ వర్షాలు కురవడంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించడానికి ఆమె నగర వీధులలో పర్యటించారు. అయితే అనూహ్యంగా ఆమె కళ్లెదుటే ఓ వ్యక్తి మ్యాన్‌హోల్‌లో పడిపోయారు. వెంటనే అక్కడ ఉన్న సిబ్బంది ఆయనను రక్షించారు. ఇది చూసిన మేయర్ తీవ్ర అసహనంతో ఆగ్రహం చెందారు. నిన్న(మంగళవారం) ముంబైలో విపరీతంగా వర్షం కురిసింది. రాత్రంతా కురిసిన కుండపోత వర్షాల వల్ల నగరంలో రోడ్లు జలమయమవడమే కాకుండా, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కొన్ని చోట్ల గోడలు కూలిపోవడం వంటి నష్టాలు కూడా జరిగాయి. దీంతో పరిస్థితులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడానికి మేయర్ నగరంలో పర్యటించారు. బుధవారం ఉదయాన్నే దాదర్, హింద్‌మాతా, గాంధీ మార్కెట్ వంటి ప్రభావిత ప్రాంతాలకి వెళ్లారు. ఈ తనిఖీల సమయంలో ఒక పారిశుధ్య కార్మికుడు అక్కడే డ్రైనేజ్ తెరిచి ఉండడంతో అందులో పడిపోయాడు. అయితే ఈ సమయంలో అక్కడే ఉన్న మేయర్ ఈ ఘటనపై స్పందించారు. సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతమైతే కఠిన చర్యలు ఉంటాయని, సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. అయితే ఈ ఘటన అనంతరం మేయర్ మీడియాతో మాట్లాడారు. భారీవర్షాల కారణంగా పేరుకపోయిన వ్యర్థాలను తొలగించడం కోసమే ఆ మ్యాన్‌హోల్ పారిశుధ్య కార్మికులు పక్కకు జరిపారని వివరించారు. ఆ సమయంలో అక్కడ అక్కడ ఏర్పాటు చేసిన ‘అలర్ట్’ (హెచ్చరిక) బోర్డులను, బారికేడ్లను ప్రజల గమనించాలని సూచించారు. అయితే ముంబై వర్షాలపై ప్రతిపక్ష శివసేన ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించిన ఆదిత్య థాకరే, బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం బీఎంసీ నిధులను పూర్తిగా ఖాళీ చేసిందని ఆరోపించారు. గతంలో థాకరే నేతృత్వంలోని మహా వికాస్ అఘాడీ ప్రభుత్వం సూచించినట్లుగా రెయిన్ వాటర్ ట్యాంకులను నిర్మించడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందన్నారు. అయితే ఈ వ్యాఖ్యలకు మేయర్ కౌంటరిచ్చారు. “ఇంట్లో కూర్చుంటే పనులు కావు, క్షేత్రస్థాయిలోకి రావాలి” అంటూ ఎద్దేవా చేశారు. కోవిడ్ సమయంలో ఆధిత్య థాకరే ఇంట్లోనే కూర్చుని పాలన సాగించారని ఆరోపించిన మేయర్, ప్రతిపక్షాలు ముందుగా రోడ్లపైకి వచ్చి చూడాలని హితవు పలికారు.

# సాయిబాబా భక్తుల మనోభావాలను గౌరవిస్తాం

-మొదటిపేజీ తరువాయి



ఉదయం నా పూజా మందిరంలో వివిధ దేవతా మూర్తులతో పాటు గురుపీఠంపై కొలువై ఉన్న శ్రీ షిర్డీ సాయిబాబా స్వామివారిని భక్తిశ్రద్ధలతో పూజించిన తర్వాతే నా దినచర్యను ప్రారంభిస్తాను. సాయిబాబా పట్ల నాకు అత్యంత గౌరవం, భక్తి ఉన్నాయి. నా వ్యాఖ్యల వల్ల ఏ ఒక్క భక్తుని మనోభావాలు దెబ్బతిని ఉంటే, వారిని హృదయపూర్వకంగా మన్నించమని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం గానీ, దేవాదాయ శాఖ గానీ, తిరుమల తిరుపతి దేవస్థానాలు గానీ ఎవరిపైనా వివక్ష చూపడం లేదు. అలాగే ఎవరైనా ఆరాధించే మహనీయులను కించపరచే ఉద్దేశం కూడా మాకు లేదు. సాయిబాబా పట్ల కోట్లాది మంది భక్తులకు అపారమైన విశ్వాసం ఉంది. ఆ విశ్వాసాన్ని మేము పూర్తిగా గౌరవిస్తాము. సాయిబాబా ఆలయాల్లో పూజలు హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా జరుగుతున్నాయన్న విషయం కూడా అందరికీ తెలిసిందే. అయితే టీటీడీ ఆధ్వర్యంలో చేపడుతున్న 5,000 భజన మందిరాలు నిర్మాణ కార్యక్రమానికి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉంది. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ, ప్రచారం , గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ హిందూ దేవాలయాల నిర్మాణమే ఆ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ కార్యక్రమానికి సంబంధించి నిధుల విడుదల టీటీడీ రూపొందించిన మార్గదర్శకాలు, శ్రీవాణి ట్రస్టు నిబంధనలు మరియు పరిపాలనా విధానాల ప్రకారమే జరుగుతోంది. ఇది ఎవరి విశ్వాసాన్ని తక్కువ చేసి చూడడం కాదు. నిధుల కేటాయింపు అనేది పూర్తిగా ట్రస్టు లక్ష్యాలు, నిబంధనలు, పరిపాలనా మార్గదర్శకాల ఆధారంగా జరుగుతున్న ప్రక్రియ మాత్రమే. సాయిబాబా ఆలయాలకు ఈ పథకం కింద నిధులు ఇవ్వకపోవడం అంటే సాయిబాబా స్వామివారిని లేదా ఆయన భక్తులను అవమానించడం కాదని మరోసారి స్పష్టం చేస్తున్నాను. మన సమాజంలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, పరమశివుడు, అమ్మవారు, అయ్యప్ప స్వామి, ఆంజనేయస్వామి, సాయిబాబా వంటి అనేక ఆరాధనా రూపాల పట్ల ప్రజలకు అపారమైన విశ్వాసం ఉంది. ప్రభుత్వం ఏ విశ్వాసాన్నీ కించపరచదు. ప్రతి భక్తుని మనోభావాలను గౌరవించడం మా ప్రభుత్వ విధానం. కాబట్టి ఈ అంశాన్ని అనవసర వివాదంగా మార్చడం సరికాదు. ఇది భక్తి, విశ్వాసాలకు సంబంధించిన అంశం కాదు. ట్రస్టుల లక్ష్యాలు, వాటి నిబంధనలు మరియు పరిపాలనా విధానాలకు సంబంధించిన అంశం మాత్రమే. సనాతన ధర్మ పరిరక్షణతో పాటు ప్రతి భక్తుని విశ్వాసాన్ని గౌరవించడం మా ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ యొక్క స్పష్టమైన విధానం. సాయిబాబా భక్తుల విశ్వాసాన్ని మేము గౌరవిస్తాం. అదే సమయంలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ట్రస్టుల లక్ష్యాలను కూడా గౌరవిస్తాం. వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను ఎవరూ నమ్మవద్దని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోరారు.

# కృష్ణా జిల్లాలో పారిశ్రామిక విప్లవం

ఉమ్మడి కృష్ణా జిల్లా పారిశ్రామిక రంగంలో సరికొత్త అధ్యాయం మొదలుకానుంది. ప్రాంతీయ ప్రగతిని వేగవంతం చేస్తూ, నిరుద్యోగ యువతకు పెద్దపీట వేసేలా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మంగళవారం ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో జిల్లాకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. జయంతిపురం, చిమలపాడు, మల్లవల్లి ప్రాంతాలలో మొత్తం రూ.1,112 కోట్ల భారీ పెట్టుబడితో మూడు వినూత్న పరిశ్రమల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే జిల్లా రూపురేఖలు మారడంతో పాటు ఆర్థిక వ్యవస్థకు గట్టి ఊతం లభిస్తుందనే చెప్పవచ్చు.


జయంతిపురంలో డిఫెన్స్ క్లస్టర్: జగ్గయ్యపేట మండలం జయంతిపురం వేదికగా రక్షణ రంగానికి అవసరమైన మందుగుండు సామగ్రి తయారీ కేంద్రం ఏర్పాటు కానుంది. దీనికోసం రూ.895 కోట్ల భారీ పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది.

భూ కేటాయింపు: ఈ భారీ ప్రాజెక్ట్ కోసం ఇప్పటికే 300 ఎకరాల స్థలాన్ని కేటాయించారు.

నిర్వహణ సంస్థ: సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక తయారీ, భూసేకరణ, పరిశ్రమ స్థాపన బాధ్యతలను ప్రముఖ సంస్థ 'ఐకామ్ టెలి లిమిటెడ్' దక్కించుకుంది.

ఉపాధి కల్పన: ఈ ఒక్క రక్షణ రంగ పరిశ్రమ ద్వారానే దాదాపు 1,320 మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

హైదరాబాద్‌ను కలిపే జాతీయ రహదారికి సమీపంలో ఉండటం, మచిలీపట్నం, కృష్ణపట్నం, విశాఖపట్నం ఓడరేవులకు సరుకు రవాణా చేయడానికి రవాణా సౌకర్యాలు అద్భుతంగా ఉండటంతో అధికారులు ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశారు. భవిష్యత్తులో ఇక్కడ పూర్తిస్థాయి 'డిఫెన్స్ క్లస్టర్' ఏర్పాటు చేయాలనే దీర్ఘకాలిక వ్యూహంతో ప్రభుత్వం ఉంది. దీనికి అదనంగా ఇక్కడ మరో 2,000 ఎకరాల భూమి అందుబాటులో ఉండటం విశేషం.



ప్రత్యామ్నాయ ఇంధన విప్లవం: సాంప్రదాయ ఇంధన వనరులైన కట్టెల పొయ్యి, బొగ్గు, గ్యాస్, డీజిల్ వంటి వాటికి ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత ఇంధనాన్ని ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో రెండు భారీ ప్లాంట్లు ఏర్పాటు కానున్నాయి.

ప్రాంతాలు: ఏ. కొండూరు మండలంలోని చిమలపాడు, బాపులపాడు మండలంలోని మల్లవల్లి ప్రాంతాలలో ఈ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ రెండు ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇవి కాలుష్యాన్ని భారీగా తగ్గించడమే కాకుండా, ఇంధన దిగుమతుల కోసం విదేశాలపై ఆధారపడే పరిస్థితిని మారుస్తాయి.

**నిరుద్యోగులకు వరం:** ఈ మూడు పరిశ్రమల ఏర్పాటు ద్వారా జిల్లాలో ఉపాధి అవకాశాలు వెల్లువలా రానున్నాయి. జయంతిపురం రక్షణ రంగ పరిశ్రమ ద్వారా 1,320 మందికి, చిమలపాడు - మల్లవల్లి బయో-గ్యాస్ ప్లాంట్ల ద్వారా మరో 702 మందికి కలిపి మొత్తంగా 2,022 మందికి సరికొత్తగా ఉద్యోగాలు లభించనున్నాయి. స్థానిక యువతకు ఈ ప్రాజెక్టులు ఒక పెద్ద వరంగా మారనున్నాయి.

ప్రభుత్వ తాజా నిర్ణయాల పట్ల జిల్లా ప్రజలు, ముఖ్యంగా నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూసేకరణ - ప్రాజెక్ట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, అనుకున్న సమయానికి పరిశ్రమలను ప్రారంభించేలా అధికారులు చర్యలు ముమ్మరం చేశారు.

# డీ లిమిటేషన్ వరకు వైసీపీ కాపు నేతల టైం పాస్!

**విజయవాడ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కాపు నేతలు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి తర్వాత వారిలో ఒక రకమైన భయం ఉంది. కానీ ప్రత్యామ్నాయం లేకపోవడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే వారంతా కొనసాగుతున్నారు. కూటమి పార్టీలో చేరాలనుకున్నా.. ఆ మూడు పార్టీల నాయకత్వాలు పెద్దగా ఆసక్తి చూపలేదు. దీంతో వైసీపీలోనే ఉంటూ కాస్త హడావిడి చేస్తున్నారే తప్ప.. మనస్ఫూర్తిగా పనిచేయని కాపు నేతలు వైసీపీలో అధికంగా ఉన్నారు. ముఖ్యంగా గోదావరి జిల్లాలో అయితే ఉన్నామంటే ఉన్నాం అన్నట్టు వైసిపిలో కొనసాగుతున్నారు. రెండేళ్లు అవుతున్నా పార్టీలో ఎటువంటి పురోగతి లేదు. పుంజుకున్న దాఖలాలు లేవు. ఆపై కూటమి సమన్వయంతో ముందుకు సాగుతోంది. ఈ పరిస్థితుల్లో వైసీపీలో ఉంటే తమ పొలిటికల్ కెరీర్ క్లోజ్ అయిపోతుందని భయం ఆ నేతల్లో ఉందిమొన్నటి ఎన్నికల్లో కూటమికి రికార్డు స్థాయిలో మెజారిటీ లభించింది. ఆ ఫలితాలు చూశాక చాలామంది వైసిపి నేతలకు భవిష్యత్తుపై ఆశలు పోయాయి. అందుకే కూటమి పార్టీల్లోకి జంప్ కావాలని భావించారు. కానీ స్థానిక రాజకీయాల దృష్ట్యా కూటమి పార్టీల నుంచి గ్రీన్ సిగ్నల్ లభించలేదు. ఈ నేతలంతా అటు వెళ్లలేక.. ఇటు ఉండలేక వైసీపీలోనే ఉండిపోవాల్సి వచ్చింది. వైసీపీలో ఉంటూ ఉనికి కోసం వారు చేసే ప్రయత్నం అంతా ఇంతా కాదు. మళ్లీ ఇప్పుడు కాపు ఆత్మీయ సదస్సులు అంటూ సరికొత్త రాగాలు అందుకుంటున్నారు. నిన్ననే కాపు నేతల ఆత్మీయ సదస్సు జరిగింది. కాపులకు రాజ్యాధికారం కావాలన్నట్టు వారు మాట్లాడారు. వైసీపీకి దీంతో సంబంధం లేదు అని సంకేతాలు ఇచ్చారు. అయితే వీరు పార్టీ కోసం.. జగన్మోహన్ రెడ్డి కోసం ఈ ప్రయత్నం చేయలేదు. కేవలం అవకాశాల కోసం ఎదురు చూస్తున్నట్టు కనిపించారు.పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా కాపుల ఆత్మీయ సమావేశం పెట్టారు. కూటమి నుంచి పవన్ బయటకు వచ్చేలా ఒత్తిడి పెంచేందుకు ఈ ప్రయత్నం చేశారు. కానీ అంతకుమించి నిజం ఏంటంటే రాజకీయ భవిష్యత్తు ఇస్తామంటే.. వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఇస్తామంటే మాత్రం వీరంతా కూటమి గూటికి చేరడం ఖాయం. ముఖ్యంగా జనసేన వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. త్వరలో డీలిమిటేషన్ జరగనున్న దృష్ట్యా దాదాపు 80 సీట్లు పెరుగుతాయి. వాటిలో వారి వారసులకు అవకాశం కల్పిస్తామన్న మరుక్షణం వారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పడం ఖాయం. ఈ కాపు ఆత్మీయ సమావేశాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యూహంలో భాగంగా జరగవచ్చు. కానీ వాటిని తమ వారసులకు ఒక రాజకీయ వారధిగా మార్చుకోవాలని చూస్తున్నారు నేతలు.శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు ఉన్న కాపు నాయకులు పునరాలోచనలో ఉన్నారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నాం కాబట్టి అధినేత జగన్ ఆదేశాల ప్రకారం ఆత్మీయ సదస్సులు పెట్టాలని నిర్ణయించారు. కానీ ఇందులో మెజారిటీ కాపు నేతలు పార్టీ మారేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే నెలలో డిలిమిటేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన మరుక్షణం ఏపీలో రాజకీయాలు మారిపోతాయి. ప్రస్తుతం వైసీపీలో ఉన్న కాపు నేతలంతా వచ్చే ఎన్నికల వరకు ఆ పార్టీలో ఉంటారు అనుకోవడం చాలా తప్పు. వారు కూటమి నుంచి వచ్చే గ్రీన్ సిగ్నల్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఆత్మీయ సమావేశాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం అని జగన్ అనుకున్నారు. కానీ జస్ట్ టైం పాస్ అని కాపు నేతలు భావిస్తున్నారు. మొత్తానికైతే జూలైలో డీలిమిటేషన్ బిల్లు ఆమోదం పొందిన మరుక్షణం చాలామంది కాపు నేతలు వైసీపీకి గుడ్ బై చెప్పడం ఖాయం. అటువంటి వారంతా టిడిపి కంటే జనసేన వైపు వెళ్తారు. అలా ప్లాన్ చేస్తున్నారన్నమాట.



## జొన్నగిరి.. ఇక సువర్ణగిరి

-మొదటిపేజీ తరువాయి

అశోకుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చాటి చెబుతున్నాయి. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను కాపాడాలనే ఆలోచన చేసిన వ్యక్తి ఎన్టీఆర్. ఆయన నిర్ణయంతో రాయలసీమ ప్రాంతానికి ప్రాణం పోశాం. ఒకప్పుడు కేజీఎఫ్ గురించి దేశవ్యాప్తంగా చర్చ జరిగేది. ఇప్పుడు దేశవ్యాప్తంగా జొన్నగిరి గురించి చర్చ జరుగుతుంది. చమురు తర్వాత దిగుమతికి అధికంగా విదేశీ మారక ద్రవ్యం వాడేది బంగారానికే. ఇక్కడ ఏడాదికి టన్ను బంగారం ఉత్పత్తి అవుతుంది. ఇప్పటికి 400 కిలోల సామర్థ్యంతో ప్రారంభమైంది. భవిష్యత్తులో వెయ్యి కిలోలకు చేరుతుంది. ఇప్పటికే 800 ఉద్యోగాలు వచ్చాయి. త్వరలో 1500 మందికి ఉపాధి కల్పిస్తాం. భవిష్యత్తులో 5వేల మందికి ఈ గోల్డ్ మైన్స్‌లో ఉపాధి దొరుకుతుంది. జొన్నగిరి రాష్ట్రానికి ఆదర్శంగా తయారవుతుంది. ఈ ప్రాంతానికి గ్రోత్ ఇంజిన్‌గా మారుతుంది. ఇక్కడ నగల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నా. ఏడాదికి 400 కేజీలతో ప్రారంభించి తదుపరి దశలో 900 కేజీలు, అనంతరం 2 టన్నుల వరకూ ఉత్పత్తి చేసేలా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ ప్రాజెక్టు ఏర్పాటు. ఈ ప్రాజెక్ట్ చేపట్టిన జియో మైసూర్ సర్వీసెస్, త్రివేణి ఎర్త్ మూవర్స్ సంస్థల యాజమాన్యానికి, ఉద్యోగులకు, కార్మికులకు అభినందనలు. జొన్నగిరి ఘనత నేటిది కాదు. ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉంది. ఈ ప్రాంతాన్ని సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి నాలుగు రాజధానుల్లో సువర్ణగిరి, ఈనాటి జొన్నగిరి. వందల సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. ఇక్కడకు దగ్గరలో లభించిన అశోకుడి ఎర్రగుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చెబుతున్నాయి. బంగారం ఎక్కడికో తరలించి ఆభరణాలు తయారు చేసే బదులు ఇక్కడే ఓ జ్యుయలరీ పార్కు కూడా ఏర్పాటు చేస్తాం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు మైనింగ్ నుంచి తుది ఉత్పత్తి వరకూ జరిగే ప్రక్రియలను జియో మైసూర్ సంస్థ చైర్మన్ ప్రభాకరన్, ఎండీ నవీన్ లాల్ చంద్ర వివరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ హయాంలో నిర్వీర్యమైన క్రీడా వ్యవస్థను పునరుద్ధరించాం

**అమరావతి :** వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన క్రీడా వ్యవస్థను పునరుద్ధరించామని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత రెండేళ్ల కాలంలో రాష్ట్రంలో క్రీడాలు యువజన సేవల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చాం. విజయనగరం విజ్జీ స్టేడియం, తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో మల్టీ పర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను పూర్తిచేసి ప్రారంభించామని తెలిపారు. ఖేలో ఇండియా పథకం కింద రూ.75 కోట్లతో విజయవాడ, కుప్పం, శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, గుంటూరులో ఆధునిక క్రీడా మౌలిక వసతుల నిర్మాణ పనులు కొనసాగుతున్నా యని వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులకు రూ.5.60 కోట్ల నగదు ప్రోత్సాహకాలు అందించగా, వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 429 మంది క్రీడాకారులకు రూ.19 కోట్ల ప్రోత్సాహకాలు అందించినట్లు చెప్పారు. క్రీడాకారుల ఉద్యోగ రిజర్వేషన్లను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచడంతో రెండు సంవత్సరాల్లో 819 మంది క్రీడాకారులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం చేపట్టామని, ఇప్పటివరకు 46 కేంద్రాలు పూర్తయ్యాయని, మరో 91 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లు, పారా బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, బీచ్ కబడ్డీ వంటి పలు జాతీయ స్థాయి పోటీలను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 31 క్రీడా విభాగాల్లో లీగ్ పోటీలను నిర్వహిస్తున్నామని, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతిలో మూతపడిన క్రీడా అకాడమీలను తిరిగి ప్రారంభించి 13 క్రీడా విభాగాల్లో శిక్షణ అందిస్తున్నామని వెల్లడించారు. యువజన సేవల విభాగం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా యువజన ఉత్సవాలు, వికసిత భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్, వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించి లక్షలాది మంది యువతకు ప్రయోజనం చేకూర్చినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో యువజన సంక్షేమం,క్రీడలు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, శాప్ ఎండీ భరణి పాల్గొన్నారు. అనంతరం 2026 ఆంధ్రా యువసంకల్ప్ కరపత్రాన్ని విడుదల చేశారు.

## వచ్చే మూడేళ్లూ విద్యుత్ ఛార్జీలు పెంచం

-మొదటిపేజీ తరువాయి

మంత్రి విడుదల చేశారు.



గత ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచితే, కూటమి ప్రభుత్వం గడిచిన రెండేళ్లుగా ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గొట్టిపాటి రవికుమార్? వెల్లడించారు. 2019-2024లో అప్పటి ప్రభుత్వం రూ.20,000 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారం వేసిందని ఆరోపించారు. ఇందులో రూ.4497 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారం ప్రజల మీద వేయకుండా కూటమి ప్రభుత్వం భరించిందని చెప్పారు. గడిచిన రెండేళ్లలో విద్యుత్ కొనుగోలు ధర యూనిట్‌కు రూ.5.42 నుంచి రూ.4.90కు తగ్గించి 52 పైసలు ఆదా చేశామన్నారు. ఈ ఏడాది చివరి నాటికి మరో 30 పైసలు తగ్గించి రూ.4.60 లకే కొనుగోలు చేయడానికి ప్లాన్ చేస్తున్నట్లు వివరించారు. 2029 నాటికి యూనిట్ విద్యుత్ ధర కేవలం 1.19లకే కొనుగోలు లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రకటించారు.

"ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలను 12.05 నుంచి 9.99 శాతానికి తగ్గించాం. సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లను రూ.6000ల కోట్లతో నిర్మిస్తున్నాం. డిస్కంల పరిధిలో లో ఓల్టేజ్ సమస్యలను అధిగమించడం కోసం 200 సబ్ స్టేషన్లకు పైగా నిర్మిస్తున్నాం".

'కూటమి ప్రభుత్వం నిర్ణయం కారణంగానే గ్రీన్ ఎనర్జీలో కేవలం రెండేళ్లలోనే 6 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కేంద్రంగా ఏపీని మార్చబోతున్నాం. ఈ రంగంలో సుమారు 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని ఆశిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ప్రకటించిన 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా 7.50 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా పనిచేస్తున్నాం. త్వరలోనే బీసీలకు కూడా పీఎం సూర్యఘర్?ను అమలు చేస్తున్నాం. విద్యుత్ శాఖను మరింత బలోపేతం చేసే దిశగా ఇంజినీర్ల రిక్రూట్?మెంట్? ప్రక్రియకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనుందని' గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

"వైఎస్సార్సీపీ హయాంలో విద్యుత్ సంస్థలపై పెనుభారం మోపారు. ఇతర రాష్ట్రాల నుంచి అధిక ధరకు కరెంట్ కొనుగోలు చేశారు. సౌర విద్యుత్‌లో పెట్టుబడి పెట్టినవారిని తరిమేశారు. హిందూజా సంస్థకు మేము డబ్బు చెల్లించాల్సి వచ్చింది. గత ప్రభుత్వంలో సీఆర్‌డీఏ పనులు ఆపేయడంతో రూ.300 కోట్ల నష్టం వాటిల్లింది. అలాగే ఎక్కువ వడ్డీరేటుకు రుణాలు తెచ్చారు. ఉద్యోగుల పీఎఫ్ నిధులను కూడా దారి మళ్లించారు. జోన్, నాన్‌జోన్ పేరుతో ఆక్వా రైతులను ఇబ్బందులు పెట్టారు. వైఎస్? జగన్ తన ప్రభుత్వంలో పెట్టుబడిదారులను రాష్ట్రం నుంచి తరిమికొట్టారు. ఐదేళ్లపాటు డిస్కంలను సర్వనాశనం చేశారు". - గొట్టిపాటి రవికుమార్, విద్యుత్ శాఖ మంత్రి

జగన్ ఐదేళ్ల హయంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సుమారు రూ.32,000ల కోట్ల భారం ప్రజలపై వేశారని గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. దీనికి ప్రధాన కారణం బహిరంగ మార్కెట్?లో యూనిట్ విద్యుత్ ధర 12--15లకు కొనుగోలు చేయడమేనని అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో విద్యుత్ సంస్థలపై రూ.49,596 కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పన కూడా కలగా మిగిలిందని దీంతో ఏపీ ప్రగతి సుమారు 30 ఏళ్లు వెనక్కి వెళ్లిందని గొట్టిపాటి వ్యాఖ్యానించారు.

'కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ శాఖ పరిస్థితిపై శ్వేతపత్రం ఇచ్చాం. వైస్సార్సీపీ హయాంలో పరపతి కోల్పోయిన విద్యుత్ రంగానికి రెండేళ్లలోనే తిరిగి పునరుజ్జీవం పోశాం. ఆక్వా రైతులకు ఇప్పటివరకు రూ.800 కోట్లు రాయితీ ఇచ్చాం. వెనుకబడిన వర్గాలకు 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నాం. విద్యుత్ కొనుగోలు తగ్గించడంతో పాటు ఖర్చు తగ్గించాం. ప్రజలకు నాణ్యమైన కరటటంట్ అందించేందుకు కట్టుబడి ఉన్నామని' గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

# విద్యను వ్యాపారంగా మార్చిన గురువులపై చర్యలు తీసుకోవాలి

**ఏ ఐ ఎస్ ఏ డిమాండ్**

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 24 (ప్రజాజ్యోతి)**బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల ప్రాంతంలో కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు వివిధ పేర్లతో కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తూ ప్రభుత్వ ఉద్యోగ నియమాలను బహిరంగంగా ఉల్లంఘిస్తున్నారని, ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఏ ఐ ఎస్ ఏ జిల్లా కార్యదర్శి అనిల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ)కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేయాల్సిన ఉపాధ్యాయులు విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చి తల్లిదండ్రుల బలహీనతలను ఆసరాగా చేసుకుని వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వ జీతాలు తీసుకుంటూనే ప్రైవేట్ కోచింగ్ వ్యాపారాలు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమని, అయినప్పటికీ కొందరు ఉపాధ్యాయులు చట్టాలను లెక్కచేయకుండా కోచింగ్ సెంటర్లను నడుపుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఇది కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదని, పేద విద్యార్థుల భవిష్యత్తుపై జరుగుతున్న దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు."ప్రభుత్వ పాఠశాలల్లో పాఠాలు చెప్పాల్సిన గురువులు, కోచింగ్ సెంటర్లలో ఫీజుల కోసం విద్యార్థులను వెతుక్కోవడం సిగ్గుచేటు" అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా



సంబంధిత కోచింగ్ సెంటర్లపై తక్షణ విచారణ చేపట్టాలని, నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుల వివరాలను బహిర్గతం చేయాలని, నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే సస్పెన్షన్‌తో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను కోచింగ్ సెంటర్లకు మళ్లించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. గురువు బోధనకు ప్రతీక కావాలి వ్యాపారానికి కాదు. విద్య ఆలయం కావాలి... కోచింగ్ మార్కెట్ కాదు" అంటూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ పరిరక్షణకు అధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలని అనిల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఏ జిల్లా నాయకులు ప్రసాద్, చంద్రశేఖర్, రమేష్ లు పాల్గొన్నారు.

## చాగలమర్రిలో మొహర్రం పండగ ప్రశాంతంగా జరుపుకోండి - డీఎస్పీ శ్రీనివాసరావు....



**చాగలమర్రి , జూన్ 24( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రిలో మొహరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలను, శాంతిభద్రతల బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు. పీర్ల ఊరేగింపులు జరిగే ప్రధాన మార్గాల్లో స్థానిక పోలీసులతో పాటు అదనపు బలగాలను రంగంలోకి దించుతామన్నారు. లాల్ స్వామి దర్శనంలో పాల్గొన్న ఆళ్ళగడ్డ డీఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ సిఐ బివి రమణ , ఎస్సై రాజారెడ్డి.లాల్ స్వామి కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీనివాసరావు గారికి శాలువ కప్పి పూల మాల వేసి సత్కరించారు.

**రూట్ మ్యాపింగ్ ట్రాఫిక్ మళ్లింపులు:**

ఊరేగింపులు సాఫీగా సాగేందుకు ప్రత్యేక రూట్లను సిద్ధం చేసి, భారీ వాహనాలను, సాధారణ ట్రాఫిక్‌ను దారి మళ్లిస్తామని రూరల్ సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రాజారెడ్డి పోలీస్ సిబ్బంది లాల్ స్వామి కమిటీ అధ్యక్షుడు ముల్లా షబ్బీర్ అహమ్మద్ వైస్ ప్రెసిడెంట్ ముల్లా ఇబ్రహీం లాలూస్వామి కమిటీ ప్రధాన కార్యదర్శి ముల్లా రఫీ , కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపిఎస్ లోనికి తెచ్చినందుకు హర్షం...

**ఉద్యమంలో ఉపాధ్యాయులు..**



**చాగలమర్రి , జూన్ 24 ( ప్రజాజ్యోతి న్యూస్) ;** ఉద్యోగుల పోరాటంతో ప్రభుత్వం స్పందించి ఉద్యోగ నియామకాలు పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం సిపిఎస్ నుండి ఓ పి ఎస్ లోనికి తీసుకొని రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని యుటిఎఫ్ నాయకులు డెన్ని జాన్సన్, బాలాజీ రావు, సుకుమార్, వెంకటేశ్వర్లు, మంగళ గౌరీ, మజ్జూర్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు.

## ప్రతి ఓటరికి న్యాయం, ప్రతి ఇంటికి సంక్షేమం,

**డోన్ ( ప్రజా జ్యోతి) జూన్ 24**నంద్యాల జిల్లా డోన్ తెలుగుదేశం పార్టీ ఆఫీసులో బుధవారం,డోన్ ఎమ్మెల్యే కోట్లజయ సూర్య ప్రకాష్ రెడ్డిఆదేశాల మేరకు 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమంకార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి,యువ నాయకులుకోట్ల రాఘవేంద్ర రెడ్డి గారుముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డిమాట్లాడుతూ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే ఎన్నికల సంఘం చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బీఎల్



ఏలు పూర్తి అవగాహనతో పనిచేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని కోరారు.బూత్ స్థాయిలో సమన్వయంతో పని చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వలస రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## అన్ని శాఖల సమన్వయంతో పల్స్ పోలియోను విజయవంతం చెయ్యాలి.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం జూన్ 24.** మండలంలోని అన్ని శాఖలను సమన్వయం పర్చుకుని ఈ నెల 28న జరిగే పల్స్ పోలియోను మండలంలోని అన్ని గ్రామాలలో విజయవంతం చెయ్యాలని పోడూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి ఎస్ ఎల్ మంగ కుమారి కోరారు. పోడూరు ఎంపీడీఓ కార్యాలయం లో బుధవారం జరిగిన పల్స్ పోలియో టాస్క్ పోర్స్ సమావేశంలో ఎం పి డి ఒ మాట్లాడుతూ విద్య, రెవెన్యూ పంచాయతీరాజ్ అంగన్వాడీ విద్యుత్ శాఖ తదితర ఇతర శాఖలు పల్స్ పోలియో కార్యక్రమానికి సహకరించాలని సూచించారు.ప్రతి గ్రామం లో పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆదివారం ఉదయం 7 గం లు నుండి సాయత్రం 5 గం లు వరకు ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని రెండవ రోజు మూడవ రోజు గృహ దర్శనాలు చేసి పోలియో చుక్కలు వేయించని పిల్లలు ను గుర్తించి వారికి వేస్తారని పోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా డి సుప్రజ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి మండల పరిషత్ అధికారి పడాల నాగిరెడ్డి , యం జీ వి సూర్యనారాయణ రెవెన్యూ ఇనస్పెక్టర్ కె రాంబాబు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె బి కె ఎస్ రమేష్ రెడ్డి ఇతర సిబ్బంది ఈ సమావేశం లో పాల్గొన్నారు.

## అనారోగ్యంతో గిరిజన విద్యార్థి ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి.



**అనంతగిరి మండలం. జూన్ 24. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మృత్యు కష్టాలు తప్పడం లేదు సరైన వైద్య సదుపాయం అందకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఆరోపణలు ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. చిలకల గెడ్డగిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో 8.వ తరగతి విద్యాభ్యసిస్తున్న కొర్ర సంజు అనే గిరిజన విద్యార్థికి గత నాలుగు రోజులుగా ఆరోగ్యం బాగో లేకపోవడంతో మంగళవారం నాడు ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలునిమిత్తం పాఠశాల ఉపాధ్యాయులుచేర్పించారు. పరిస్థితి విషమించడంతో విద్యార్థి మృతి చెందాడు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు కావాలి

### కూనవరంలో ఫారం-8 పంపిణీ కార్యక్రమం

**కూనవరం, జూన్ 24: ప్రజా జ్యోతి** ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని కూనవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఎచ్చు రవి పిలుపునిచ్చారు. కూనవరం గ్రామంలోని స్వర్ణ గ్రామ వార్డు సచివాలయం ఆధ్వర్యంలో పూర్తిగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు భారత ఎన్నికల సంఘం నూతన ఓటరు నమోదు కోసం ఫారం-8 పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ వెంకట నరసమ్మ, సచివాలయ సిబ్బంది, బీఎల్‌ఏ ఎచ్చు రవి పాల్గొని అర్హులైన యువతకు దరఖాస్తు ఫారాలు పంపిణీ చేశారు.క్లస్టర్ నెంబర్-09 పరిధిలోని యువతీ యువకులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగస్వాములవ్వాలంటే ఓటరుగా నమోదు కావడం తొలి బాధ్యత అని తెలిపారు.అలాగే 'సర్-2026' ఎన్యుమరేషన్



కార్యక్రమంలో భాగంగా బీఎల్‌ఓలు నిర్వహిస్తున్న ఇంటింటి ఓటరు ధృవీకరణ ప్రక్రియకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటరు నమోదు చేయించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, యువతీ యువకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వృథాగ పోతున్న నీరు.... పట్టించుకొని అధికారులు....



**చాగలమర్రి , జూన్ 24( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణములో ముత్యాలపాడు బస్టాండ్ పరిధిలోని మన గ్రోమర్ సమీపంలో పైప్ లైన్ లీకేజీ అయి త్రాగు నీరు వృథాగా పోతున్నాయి.స్థానిక నోబెల్ థియేటర్ వద్ద గల విద్యుత్ మోటార్ బోరు నుండి గ్రామంలోని పలు కాలనీలలో నీటిని సరఫరా చేసే ప్రధాన పైప్ లైన్ సుమారు నెల రోజుల క్రితం పగిలి నీరు లీకేజీ ద్వారా వృథాగా కాలువలోకి వెళ్తుంది.ఈ విషయం పంచాయతీ అధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నత అధికారులు స్పందించి పైపు లైన్ కు మరమ్మత్తులు చేపట్టి నీరు వృథా కాకుండా అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## కొత్తూరులో తాగునీరు,వీధి లైట్స్,డ్రైనేజీ సమస్యలతో ప్రజల అవస్థలు.

**పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు, జనసేన నాయకుడు గొర్లి నాగేశ్వరరావు ఆగ్రహం,**

**శంకవరం: జూన్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** మండలం లోని కొంతంగి కొత్తూరు గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నాయని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల నుంచి అంతర్గత రహదారుల వరకు ఎక్కడ చూసినా మురుగునీరు నిల్వ ఉండటం, చెత్త కుప్పలు పేరుకుపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైపోవడంతో మురుగునీరు రోడ్లపైనే ప్రవహిస్తూ దుర్వాసన వెదజల్లుతోంది.వేసవి కాలం ముగిసే దశకు చేరుకున్నప్పటికీ గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని స్థానికులు వాపోతున్నారు. నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు మంచినీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు పేరుకుపోయిన చెత్త, నిల్వ నీటి కారణంగా దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు వైరల్ జ్వరాలు, ఇతర అంటువ్యాధుల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తమవుతోంది. రాత్రి పూట కొత్తూరు గ్రామంలో ప్రయాణించడానికి వీధిలైట్లు లేక అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు.గ్రామ సమస్యలపై జనసేన పార్టీ నాయకుడు, రైల్వే బోర్డు డివిజనల్ సభ్యుడు గొర్లి నాగేశ్వరరావు పలుమార్లు పంచాయతీ అధికారుల దృష్టి కి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిం చారు. గ్రామ ప్రజల తరఫున అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. గ్రామంలో వెంటనే డ్రైనేజీలను శుభ్రపరచడంతో పాటు చెత్త తొలగింపు




చర్యలు చేపట్టి, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించక పోతే జనసేన పార్టీ తరఫున ఈ అంశాన్ని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి, జిల్లా స్థాయిలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం అధికారులను ప్రశ్నిస్తూ, గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న గొర్లి నాగేశ్వరరావు గ్రామ ప్రజల తరఫున తన పోరాటాన్ని కొనసాగిస్తారని తెలిపారు.

## ఎవరి వాటా ఎంతెంత?

**మేటీలు నోరు విప్పాలి**

**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జూన్ 24 :** తొండిపాక పంచాయతీ ఉపాధి పనిలో లక్షల రూపాయలు మాయం అయ్యాయి.మోహన్ రెడ్డి(రామిరెడ్డి)చెరువు,బాబురావు చెరువులో లక్షలు మింగేశారు. ఏమాత్రం పని చేయకుండా అవజేశారు.బాబురావు చెరువు కింద కనీసం ఆయకట్టు కూడా లేదు.కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు బొక్కేశారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఈ అక్రమంలో మేటీలు నోరు విప్పితే ఎవరు వాటా ఎంతెంత అనే లెక్కలు తేలనున్నాయి.తిలో పాపం తలో పిడికెడు అన్నట్టు పంచుకున్నారా? లేక పంచి పెట్టారా?అనేది తెలియాలంటే పూర్తిస్థాయిలో మేటిలను విచారిస్తే అసలు వాటాలు బయటికి వస్తాయని ప్రజలు అంటున్నారు. ఈ రెండు చెరువుల్లో కనీసం పని జరగకుండా నిధులు ఖాళీ అయ్యాయంటే ఏ స్థాయిలో వాటాలు ఉన్నాయో అని ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు. పనిచేయకుండా కూలీల ఎకౌంటు లోకి ఏ ఒప్పందంతో నిధులు వెళ్లాయి?ఈ అక్రమానికి కూలీల సహకారం ఏమైనా ఉందా? లేక సిబ్బందే కూలీలను ఒప్పించి మెప్పించారా అనేది తేలాల్సి ఉంది.ఇప్పటికే ఇట్టి పనులపై స్థానిక ఎంపిడిఓ విచారణ చేయగా,క్షేత్రస్థాయిలో ఏపీడి విచారణ వాయిదా పడింది.మరో నాలుగు రోజుల్లో ఈ అక్రమంపై అధికారులు స్పందించకపోతే,రాష్ట్ర స్థాయిలో మీడియా లో కోడై కూసే విధంగా చేసి,పూర్తిస్థాయి ఆధారాలతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడానికి కొందరు సిదంగా ఉన్నట్టు సమాచారం.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.........

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య నిపుణులు......




**చాగలమర్రి , జూన్ 24( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణములో శ్రీ వాసవి విద్య సమాజం ఆధ్వర్యములో బుధవారం నిర్వహించిన ఎముకల కీళ్ళ నరాల వ్యాధుల వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు లో ప్రసిద్ధి చెందిన మణిపాల్ వైద్యశాల ఎముకలు కీళ్ళ వ్యాధుల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శివారెడ్డి మరియు ప్రొద్దుటూరు చెందిన వైద్యులు సత్యప్రవీన్ రోగులకు సుమారు 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఎముకలు కీళ్ళ వ్యాధులకు సంబంధించిన పద్ధతులను వివరిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. శ్రీ వాసవి విద్య సమాజం గౌరవ అధ్యక్షులు టిఎంసి వేణుగోపాల్ కార్యక్రమంలో డిగ్రీ , జూనియర్ కళాశాల కరస్పాండెంట్ లు రఘురామ్, ఆర్ ఎస్ రమణ కమిటీ సభ్యులు మదళ్ళపల్లె సత్యనారాయణ మాధవ్ కార్యదర్శి బొడ్డు పుల్లారెడ్డి కళాశాల పరిపాలన అధికారి ప్రభాకర్ రెడ్డి , ప్రిన్సిపాల్ షాబుద్దీన్ ఫిజియోథెరఫిస్ట్ డాక్టర్ వందవాసి మల్లిఖార్జున గుప్తా , క్రిష్ణం శివ ప్రసాద్ , ఆర్యవైశ్య సభ నాయకులు కూరపాటి రామక్రిష్ణ వరప్రసాద్ , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యం “




**చాగలమర్రి , జూన్ 24 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** జాతీయ రహదారిపై టోల్ ప్లాజా ఉద్యోగులకు వృత్తిపరమైన బాధ్యతలు ప్రవర్తన నైపుణ్యాలు మరియు టీం వర్క్ అత్యవసర వైద్య సేవలు సిపిఆర్ మరియు రాజ్ మార్గ్ యాత్ర ఉపయోగాలు మొదలగు వాటిపై మంచి శిక్షణ ఇచ్చి వారి సేవలను మరింత సురక్షితం చేసే లక్ష్యంతో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా మరియు హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ వారు సంయుక్తంగా చాగలమర్రి టోల్ ప్లాజా వద్ద రెండు రోజులు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎల్ఎల్ లైఫ్ కేర్ లిమిటెడ్ జాతీయ అధికారి తిరునగరి నటరాజ్ మాస్టర్ ట్రైనర్స్ మమత మరియు మంజుల శిక్షణలో భాగంగా మాట్లాడుతూ ఈ శిక్షణ ఉద్యోగుల వృత్తి సామర్థ్యాలను పెంపొందించి ప్రయాణికులకు సురక్షితమైన సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే లక్ష్యం అని అన్నారు ఆర్ఈపిఎల్ ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్ మాట్లాడుతూ ఈ రకమైన శిక్షణలు ఉద్యోగులలో ఉత్సాహాన్ని పెంచి మరింత నైపుణ్యవంతంగా తమ బాధ్యతలు నిర్వర్తించేలా దోహదపడతాయని సిపిఆర్ శిక్షణ వల్ల ప్రాణాలను రక్షించడంలో గోల్డెన్ హవర్ ( ప్రమాదం జరిగిన మొదటి గంట ) ప్రాముఖ్యత,రాజ్ మార్గ్ యాత్ర యాప్ ఉపయోగాలు తెలుస్తాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హైవే పాత్రోలింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, టోల్ ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు..

## అడవిలో గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం



**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జూన్ 24 (ప్రజాజ్యోతి)** బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్ రామాపురము అటవీ ప్రాంతంలో సుమారు 60 సంవత్సరాల వయస్సు పైబడిన ఒక గుర్తుతెలియని వృద్ధురాలి మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైనట్లు బద్వేల్ రూరల్ పోలీసులు తెలిపారు. రాచాయపేట మరియు ఎస్ రామాపురము ఇంచార్జ్ గ్రామ రెవిన్యూ అధికారి (వీఆర్వో) గూడూరు గురప్ప తెలిపిన వివరాల ప్రకారం ఎస్ రామాపురము ఎస్సీ కాలనీకి చెందిన నాగదాసరి కిట్టయ్య, చౌదూరు వెంకటేశు, పసుపులేటి సంతోష్ అనే వ్యక్తులు టి సంద్రపల్లి పల్లికి పడమర దిక్కున ఉన్న అడవిలో మేకలు మేపుకోవడానికి వెళ్లారు. అక్కడ ‘చక్కని కోన – పంగాల శెల’ వద్ద ఒక మహిళా శవము కుళ్లిపోయి, దుర్వాసన వస్తూ ఉండటాన్ని గమనించి వారు గ్రామస్తులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని గ్రామ రెవిన్యూ సహాయకుడు ఆర్లగడ్డ నరసింహ రాజు ద్వారా తెలుసుకున్న వీఆర్వో గురప్ప బుధవారం గ్రామస్తులతో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతురాలి వివరాలు ఒ ఆనవాళ్లు: వయస్సు: సుమారు 60 సంవత్సరాల పైబడి ఉంటుంది. ధరించిన దుస్తులు: ఆరెంజ్ కలర్ చీర, బులుగు (బ్లూ) రంగు రవిక (దానిపై తెలుపు గుర్తులు ఉన్న డిజైన్) ఉన్నాయి. మరణానికి గల కారణాలు (ప్రాథమిక అంచనా): సదరు మహిళ మతిస్థిమితం లేని వ్యక్తిగా భావిస్తున్నారు. గతంలో (ఈనెల 4వ తేదీన) ఆమె ఎా. రామాపురము గ్రామంలో సంచరిస్తూ, గ్రామస్తులు పెట్టిన ఆహారాన్ని కూడా సరిగా తినకుండా తిరిగేదని స్థానికులు గుర్తుపట్టారు. మతిస్థిమితం లేకపోవడం వల్ల ఆమె అటవీ ప్రాంతంలోకి వెళ్లి ఉండవచ్చని, ఎండ తీవ్రతకు తోడు నీరు, ఆహారం లభించక నీరసించి చనిపోయి ఉంటుందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై గ్రామ రెవిన్యూ అధికారి గూడూరు గురప్ప మరియు వీఆర్ఏ లు ఆర్లగడ్డ నరసింహ రాజు, నాగదాసరి రాజశేఖర్ బాబులతో కలిసి బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతురాలి వివరాల కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఈమెకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా బద్వేల్ రూరల్ పోలీసులను సంప్రదించాలన్నారు.

# గ్రామం కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటాం.... తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్

:-గ్రామంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం....

:-గ్రామ ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం...

:-ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని ధీమా వ్యక్తం చేసిన అడివప్ప గౌడ్ ..





**కౌతాళం, జూన్ 24 ప్రజా జ్యోతి** కౌతాళం మండల పరిధిలోనే వల్లూరు గ్రామంలో ప్రతి స్తంభానికి ఎల్ఈడి బలుపులు వేయించడం జరిగిందని అదే విధంగా డ్రైనేజ్ లో ఉండే పూడికను తీయించడం జరిగిందని తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ తెలిపారు. సందర్భంగా తెదేపా రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి అడివప్ప గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి నా ధ్యేయం అని అన్నారు. గ్రామంలో ప్రజలు మౌలిక సమస్యలతో ఇబ్బంది పడకూడదని ఉద్దేశ్యంతో ఎప్పటికప్పుడు సమస్యల పై దృష్టి పెట్టి పరిష్కరిస్తున్నామని తెలిపారు. దాదాపుగా గ్రామంలో ఉండే ప్రతి స్తంభానికి ఎల్ఈడి బల్బులు వేయించామని తెలిపారు. సర్పంచ్ హోదా పూర్తి అయినప్పటికీ గ్రామ ప్రజల పై ఉండే అపూర్వ గౌరవంతో ఎక్కడ సమస్యలు అక్కడనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. నా గ్రామ ప్రజలే, నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నామని తెలిపారు. గ్రామం కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని తెలిపారు. గ్రామంలో ప్రజలు బాగుంటేనే, నేను బాగున్నట్టు అని తెలిపారు. గ్రామ ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.

# రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

: కోట్ల రాఘువేంద్ర రెడ్డి



**డోన్, జూన్ 24(ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని యువ నాయకుడు కోట్ల రాఘువేంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం ,కార్యక్రమంపై జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై బీఎల్ఏలు పూర్తి అవగాహనతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ,వాల్మీకి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లొద్ద శేఖర్, టిడిపి టౌన్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర గౌడ్, ప్యాపిలి మండల కన్వీనర్ సుదర్శన్ నాయకుడు, టిడిపి పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మధు, డోన్ టౌన్ కార్యదర్శి డిష్ రఫీ , పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం....!!

ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు..!





**జి.కొండూరు :( జూన్ 24,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత బుధవారం కొండపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ‘ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బారు’ కార్యక్రమంలో పోల్గొన్నారు. అలాగే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడుతూ. ప్రజాహితమే ప్రభుత్వ అభిమతమని, ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ప్రజాదర్బారు కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే పాలన చేరుతోందని ఆయన అన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. కొత్త పింఛన్ల మంజూరు, ఇళ్ల స్థలాల కేటాయింపు, మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు తదితర అంశాలపై వినతిపత్రాలు అందజేశారు. ట్రాక్టర్లు అతివేగంగా నడుపుతున్నారని, సచివాలయాల్లో సిబ్బంది కొరత గురించి, కారు కారణంగా సంక్షేమ పథకాలు వర్తించడం లేదని, విద్యుత్తు సమస్యలపై ఫిర్యాదులు చేశారు. కొండపల్లి శాంతినగర్ వద్ద సుమారు 18 ఎకరాల ఇనాం భూమికి సంబంధించిన సమస్య పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ గారిని సోమవారం కలసి విజ్ఞప్తి చేస్తానన్నారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే క్షుణ్ణంగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా హౌసింగ్, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమ శాఖలకు సంబంధించిన సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను తగ్గించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. అలాగే “ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ లక్ష్యం. ‘జనహితమే మనహితం’ అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను బాధ్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నాం. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నాం” అని అన్నారు. అలాగే ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ప్రజాదర్బారు కార్యక్రమాల ద్వారా ప్రభుత్వంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## బద్వేల్ లో ఘనంగా లోక కళ్యాణ మేళా పి.యం.స్వానిధి 2. 0 కార్యక్రమం




**బద్వేల్ స్టాప్ రిపోర్టర్ జూన్ 24 (ప్రజాజ్యోతి)** బద్వేల్ పట్టణంలో లోక కళ్యాణ మేళ పి.ఎం. స్వానిధి 2. 0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ మేనేజర్ హరినాథ్ , యూనియన్ బ్యాంక్ మేనేజర్ రమేష్, కెనరా బ్యాంక్ మేనేజర్ నాగరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీధి విక్రయదారులు ,చిన్న వ్యాపారస్తుల అభివృద్ధి కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పథకం వీధి వ్యాపారుల సామర్థ్యాన్ని పెంపొందించడంపై దృష్టి సారిస్తుందన్నారు వ్యవస్థాపకత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ నైపుణ్యాలు మరియు మార్కెటింగ్‌పై దృష్టి సారిస్తుందని ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ భాగస్వామ్యంతో వీధి ఆహార విక్రేతలకు ప్రామాణిక పరిశుభ్రత మరియు ఆహార భద్రత శిక్షణలు నిర్వహించబడతాయన్నారు. వీధి వ్యాపారులు మరియు వారి కుటుంబాల సమగ్ర సంక్షేమం మరియు అభివృద్ధిని నిర్ధారించడానికి, నెలవారీ లోక్ కళ్యాణ్ మేళాల ద్వారా ‘స్వానిధి సే సమృద్ధి’ అంశాన్ని మరింత బలోపేతం చేస్తారు ప్రస్తుతం దీనిని పీఎం స్వానీ ది 2. 0 గా మార్చి మొదటిసారి లోన్ 15, 000 రూపాయలు, రెండవసారి 25, 000/- మూడవసారి 50వేల రూపాయలు వీధి విక్రయదారులకు, చిరు వ్యాపారులకు అందించనున్నట్లు పేర్కొన్నారు. చిరు వ్యాపారుల కోసం పేటీఎం స్కానర్ సౌకర్యాన్ని కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో స్ట్రీట్ వెండింగ్ కమిటీ మెంబర్ లు పట్టణంలోని బ్యాంకర్లు , సీఎంఎం, సి ఓ లు , ఆర్పీలు మహిళలు ,వీధి వ్యాపారులు ,చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.


# సీఎం జగన్ పై పంతం నానాజీ అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

-కొల్లు త్రినాథ్ వర్మ మెగా డీఎస్సీపై సీబీఐ విచారణ జరపాలి

--కాపు కార్పొరేషన్‌కు హామీ ఇచ్చిన రూ.9 వేల కోట్లు విడుదల చేయండి

--ఎమ్మెల్సీ తోట త్రిమూర్తుల సవాల్ స్వీకరించే ధైర్యం ఉందా?

--రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి



**అంబేద్కర్ కోనసీమ జిల్లా జూన్ 24 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కాపు కార్పొరేషన్‌కు ఎన్నికల హామీ ప్రకారం కేటాయిస్తామని చెప్పిన రూ.9 వేల కోట్లను వెంటనే విడుదల చేసి కాపు సంక్షేమానికి వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఆర్టీఐ జోన్-2 వర్కింగ్ ప్రెసిడెంట్ కొల్లు త్రినాధ వర్మ డిమాండ్ చేశారు.మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ చేస్తున్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 143 హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు.సూపర్ సిక్స్ హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. జనసేన,తెలుగుదేశం పార్టీల నాయకులు ప్రజల సమస్యలపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు.ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు విసిరిన సవాల్‌ను ఎమ్మెల్యే పంతం నానాజీ స్వీకరించాలని త్రినాధ వర్మ సవాల్ విసిరారు.కాకినాడ రూరల్ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ సాధారణ కార్యకర్తను బరిలో నిలబెట్టి భారీ మెజారిటీతో గెలిపిస్తామని పేర్కొన్నారు.దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి.రాష్ట్రంలో బడుగు,బలహీన, దళిత,మైనారిటీ వర్గాలపై దాడులు పెరుగుతున్నాయని త్రినాధ వర్మ ఆరోపించారు.శాంతి భద్రతల పరిస్థితి దిగజారిందని విద్యా వ్యవస్థ సహా అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందన్నారు. మెగా డీఎస్సీ నియామకాల ప్రక్రియపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని,దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయని అర్హులైన అభ్యర్థులకు న్యాయం జరగలేదన్నారు. లక్షలాది డీఎస్సీ అభ్యర్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆటలాడుకుందని విమర్శించారు. కృష్ణలంక లాకప్ డెత్ మృతి ఘటనపై అదే శాఖకు చెందిన అధికారులతో దర్యాప్తు చేయించడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయని త్రినాధ వర్మ అన్నారు.ఈ ఘటనపై స్వతంత్ర సంస్థతో విచారణ జరిపించి వాస్తవాలు వెలికితీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్య విలువలు, పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రభుత్వం వ్యవహరించాలని త్రినాధ వర్మ హితవు పలికారు.

# వైసీపీ కాపు నాయకులు కచ్చితంగా భవిష్యత్తులో కనుమరుగవుతారు..!!

## మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ...!!



**జి.కొండూరు :( జూన్ 24,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ...వైసీపీ పార్టీలో ఉన్నటువంటి కాపు నాయకులు మేము కుక్కలమే వైసీపీ పార్టీకి కుక్కలాగా పని చేస్తామని చెప్పి పదే పదే పేర్ని నాని,అంబటి రాంబాబు ఇంకా కొంతమంది సీనియర్ నాయకులు మాట్లాడటం అనేది వాళ్ళ యొక్క దిగజారుతనానికి నిదర్శనం అన్నారు.మీరు ఒక పార్టీలో కార్యకర్త నుంచి ఎమ్మెల్యే గా ఎదిగి మరి మంత్రులుగా పనిచేస్తుండడం సంతోషం అని, కానీ మీ పార్టీ...మీ నాయకుడు అయితే ఎలా అయితే ఉండాలనుకుంటున్నారో...అలాగే జనసేన పార్టీ ఒక పార్టీ దానికి ఒక రాష్ట్ర అధ్యక్షుడు ఉంటారని,ఆ నాయకుడే పవన్ కళ్యాణ్ అని,మరి అటువంటిది మీరు చేసినట్టుగా పవన్ కళ్యాణ్ మీరు చెప్పినట్టుగా వినాలి లేకపోతే పవన్ కళ్యాణ్ మీరు నిలబడమంటే నిలబడాలి కూర్చోమంటే కూర్చోవాలి అని చెప్పి మీరు సూచనలు చేస్తూ ఉన్నారు.అది మీరు గుర్తుంచుకోవాల్సింది ఏంటంటే ఇక్కడ మీ యొక్క విశ్వాసం ఏదైతే కుక్కగా మేము బతుకుతాము జగన్మోహన్ రెడ్డి దగ్గర అని చెప్పి పదే పదే మీరు మాట్లాడుతున్నారో ఆ విశ్వాస ఆ కుక్క పని ఏదైతే మీరు అక్కడ చేయండి జగన్మోహన్ రెడ్డి గారి దగ్గర.సూచనలు సలహాలు మాకు చెప్పమాకండి జనసేన పార్టీకి, ఎందుకంటే జాతీయ పార్టీ కేంద్రంలో నరేంద్ర మోడీ స్థానికంగా ఇక్కడ పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు ఒక కూటమి లాగా ఏర్పడి రాష్ట్ర భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తా ఉన్నారన్నారు.ఈ కూటమిని మీరు విచ్ఛిన్నం చేయాలని చెప్పి ఈ యొక్క పవన్ కళ్యాణ్ మీద అసత్య ఆరోపణలు లేకపోతే కుల రాజకీయాలు అంటగట్టే ప్రయత్నం చేస్తూ ఉన్నారు.మీరు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ విధంగా మాట్లాడారు ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడుతున్నారు. అధికారం లేనప్పుడు ఎలా మాట్లాడుతున్నారనేది, కూడా ప్రజలు చాలా స్పష్టంగా గమనిస్తూ ఉంటారన్నారు.కాబట్టి మీరు ఏదైతే కుళ్ళు కుతంత్రాలతో కుల రాజకీయాలు, శవ రాజకీయాలు చేయాలనుకుంటున్నారో దాన్ని కచ్చితంగా ప్రజలు తిరస్కరించే పరిస్థితి ఉందని,ఇది గమనించాలని,మీ యొక్క రాజకీయ జీవితం కోసం మీ యొక్క మంత్రి పదవులు కోసం లేకపోతే మీ యొక్క అవినీతి సామ్రాజ్యాన్ని నిలబెట్టుకోవడం కోసం జగన్మోహన్ రెడ్డి దగ్గర కుక్కలాగా పనిచేయండి తప్పులేదు గాని,మమ్మల్ని మా పార్టీని, మా నాయకున్ని నోటికొచ్చినట్టు మాట్లాడి కులానికి మతానికో లేకపోతే ఇంకో ప్రాంతాలకో అంటకడదామని చూస్తే, ఆకాశం ఉమ్మివేస్తే ఏ విధంగా మన మీద పడదో మీకు కూడా అదే జరుగుతా ఉంది భవిష్యత్తులో....మీరు చరిత్ర హీనులవుతారని, అక్కల రామ్మోహన్ రావు (గాంధీ)తెలిపారు.

## వృద్ధాశ్రమంలో మాంటిస్సోరి కరస్పాండెంట్ అనీష్ జన్మదిన వేడుకలు



**తాళ్లపూడి,జూన్24, ప్రజాజ్యోతి న్యూస్** పుట్టినరోజు అంటే కేకులు, గిఫ్టులు, పార్టీలు మాత్రమే కాదు, తన ఆనందాన్ని నలుగురితో పంచుకుంటే వచ్చే సంతృప్తి వేరని నిరూపించారు అనీష్. తన జన్మదినం సందర్భంగా గోపాలపురంలో మండలం గొల్లగూడెం ఉన్న భారతి వికలాంగుల సేవా సమితి లగడపాటి రామలక్ష్మమ్మ రామా నాయుడు వృద్ధాశ్రమంలో ఉన్న 70 మంది వృద్ధులకు స్వయంగా భోజన ఏర్పాట్లు చేశారు. అనీష్ పుట్టినరోజు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వృద్ధాశ్రమానికి వెళ్లి, వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి, వృద్ధులకు భోజనం వడ్డించారు. ఆ పెద్దల ముఖాల్లో చిరునవ్వు చూసి తన పుట్టినరోజు ధన్యమైందని అనీష్ తెలిపారు. వృద్ధాశ్రమంలో నా బర్త్‌డేను ఇలా జరుపుకోవడం చాలా తృప్తిగా ఉందని అనీష్ అన్నారు. ఖరీదైన హోటళ్లలో పార్టీలు చేసుకోకుండా, తన సంతోషాన్ని అనాథ వృద్ధులతో పంచుకున్న తాళ్లపూడి మాంటిస్సోరి హై స్కూల్ ప్రిన్సిపాల్ అనీష్ దాతృత్వం నేటి యువతకు స్ఫూర్తిదాయకం. ఇలాంటి మంచి మనసున్న వ్యక్తులు సమాజంలో ఉండడం మన అందరికీ గర్వకారణం. అనీష్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన సేవా స్ఫూర్తి ఇలాగే కొనసాగాలని కోరుకుందాం

# పవన్ కళ్యాణ్ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడు

పిఠాపురం ఏఎంసీ చైర్మన్ వాకపల్లి సూర్య ప్రకాష్

**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)**జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర నాయకుడు మాత్రమే కాదని, దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నాయకుడని పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాశ్ కొనియాడారు. దేశానికి వన్నె తెచ్చే నాయకత్వ లక్షణాలు ఆయనలో స్పష్టంగా కనిపిస్తున్నాయని అభిప్రాయపడ్డారు.ఇటీవల వైసీపీకి చెందిన కొంతమంది కాపు నాయకులు పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. కేవలం వ్యక్తిగత లేదా రాజకీయ లబ్ధి కోసమే ఈ విధమైన విమర్శలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ సాధిస్తున్న కీర్తి, ప్రతిష్టలను చూసి ఓర్వలేకనే వైసీపీ నేతలు ఇలాంటి వ్యాఖ్యలకు దిగుతున్నారని విమర్శించారు.

**పిఠాపురం మెగా ఫ్యామిలీ కంచుకోట**

గతంలో ప్రజారాజ్యం పార్టీ సమయంలో వంగా గీత పిఠాపురం ప్రజలకు ముఖ పరిచయం లేకపోయినా, చిరంజీవి ముఖం చూసి ఇక్కడి ప్రజలు ఆమెను ఎమ్మెల్యేగా గెలిపించారని గుర్తు చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో కాపులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఉన్నారని.. ఈ ప్రాంతం మెగా ఫ్యామిలీకి కంచుకోటగా, పవన్ కళ్యాణ్ బలమైన స్థావరంగా నిలుస్తుందని స్పష్టం చేశారు.గతంలో కురసాల కన్నబాబు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, ఆయన ఏ సెంటర్ జైలుకు వెళ్లి వైసీపీలో జాయిన్ అయ్యారో సమాధానం చెప్పాలని సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. గతంలో కేవలం సంక్షేమం గురించి మాట్లాడిన కన్నబాబు.. అభివృద్ధి గురించి మాట్లాడలేకపోయారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి మాట్లాడకుండా, కేవలం వ్యక్తిగత విమర్శలకు దిగడం బాధాకరమన్నారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తున్న పవన్ కళ్యాణ్‌కు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. కుల రాజకీయాలకు దూరంగా ఉంటూ, ప్రజాసేవలో మంచితనం, మానవత్వాన్ని ప్రదర్శించాలని విపక్ష నాయకులకు వాకపల్లి సూర్యప్రకాశ్ హితవు పలికారు.



## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను దిగ్విజయం చేద్దాం...

జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య

:-కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు,సింగిల్ విండో అధ్యక్షులు వెంకటపతిరాజు,బోయ మారెప్ప,టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్,పట్టాభి.



**కౌతాళం, జూన్ 24 ప్రజా జ్యోతి** కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళ పూర్తి సందర్భంగా మరియు రెండేళ్లలో కూటమి ప్రభుత్వం సాధించిన ప్రగతి,ఆకర్షించిన పెట్టుబడిదారులు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన తీరును ప్రజలకు తెలియజేస్తూ, కార్యకర్తల యోగ క్షేమాలు నేరుగా తెలుసుకోవడానికి విచ్చేయుచున్న అమరావతి రూపకర్త మరియు 5కోట్ల ఆంధ్రుల అభిమాన రథసారథి గౌరవ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రేపటి మాధవరం గ్రామం నందు జరుగు పర్యటన ప్రతి ఒక్కరు ఉత్సాహంతో కదిలి రావాలని ఘన దిగ్విజయం చెయ్యాలని,ప్రతి గ్రామ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు మై టిడిపి యాప్ మొబైల్ డౌన్లోడ్ చేసుకొని పార్టీ సభ్యత్వం కార్డు ధరించి రావాలని ఈరోజు కౌతాళం మండలం తెదేపా కార్యకర్తల సమావేశంలో ఏర్పాటు చెయ్యడం జరిగినది.ఈ కార్యక్రమములో వివిధ గ్రామ ముఖ్య నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## ఐ.సి.డి.ఎస్ సేవలపై అవగాహన కార్యక్రమం!..

ఐ. సి.డి.ఎస్.ప్రాజెక్టు అధికారిణి మల్లిక!..



**వి.ఆర్.పురం,జూన్24(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పోలవరం జిల్లా, కూనవరం ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్టు,పెద్దమట్టిపల్లి,సెక్టార్ పరిధిలోని చిన్నమట్టపల్లి,కారం శిరమయ్య,గుంపు అంగన్వాడీ కేంద్రంలో తల్లుల కోసం ఐ.సి.డి.ఎస్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించామని ఐ.సి.డి.ఎస్,ప్రాజెక్టు అధికారిణి మల్లిక స్పష్టంచేశారు.బుధవారం,ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఐ.సి.డి.ఎస్ ద్వారా అందిస్తున్న వివిధ సేవలను తల్లులకు వివరించారు. ముఖ్యంగా ఐ.వి.ఆర్.ఎస్ కాల్స్ ద్వారా అందుతున్న సమాచారం వాటి ప్రయోజనాలు తదితర అంశాలపై, తల్లులు ఏలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించామని వివరించారు.ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ పద్మావతి,అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు, గ్రామపెద్దలు,గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**కాకినాడ జిల్లా జూన్ 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి,వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని కోరుతూ ప్రత్తిపాడు మెయిన్ రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు,అర్చనలు నిర్వహించి ముద్రగడ పద్మనాభం ఆయురారోగ్యాలతో ఉండాలని,త్వరగా ప్రజల మధ్యకు రావాలని ప్రార్థించారు.ఆయన ఆరోగ్యం మెరుగుపడి తిరిగి ప్రజా జీవితంలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం వైసీపీ నాయకులు ఏడిద రెడ్డి నాయుడు,శేరు కృష్ణ,చిలకమర్తి వెంకటరమణ మేడిబోయిన చంద్రశేఖర్,ఆచంట రాంబాబు,పిల్లా చిట్టోడు,ఇసుకపాటి సత్తిబాబు తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.అలాగే మా ఆరాధ్య దైవం ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని ప్రజా సేవలో మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

## అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి



**గుంతకల్లు జూన్ 24 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ని అన్న క్యాంటీన్ ను గుంతకల్లు పురపాలక సంఘం కమిషనర్ లక్ష్మీదేవి బుధవారం ఉదయం ఆకస్మికం గా తనీఖీ చేసి పరి శుభ్రత, ఆహార నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భం గా ఆమె క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడి రోజు వారీ నిర్వహ ణ, ఆహార సరఫరా, పరిశుభ్ర త చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అక్కడ అందిస్తున్న ఆహారా న్ని స్వయంగా పరిశీలించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కమిషనర్ లక్ష్మీదేవి సిబ్బందికి సూచించారు.

## పదవ తరగతి లో రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించిన విద్యార్థినుల కు ఘనంగా సన్మానం కార్యక్రమం



**రామాపురం జూన్ 24 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నీలకంఠరావు పేట జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో స్టేట్ ర్యాంకు సాధించిన మరియు పాఠశాలలో మొదటి రెండు మూడవ స్థానాలు సాధించిన విద్యార్థినులకు సన్మాన కార్యక్రమము జరిగినది .స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వనజా రెడ్డి గారి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు విద్యార్థులకు మోమెంటోలు, మెడల్స్ ,బ్యాగులు మరియు నగదు బహుమతులు అందజేయడం జరిగినది. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు ,విద్యార్థుల తల్లిదండ్రులు , ప్రాధమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయు ,శ్రీ ఓబుల్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రము లోని ఉర్దూ పాఠశాలల్లో రాష్ట్రస్థాయి మూడవ ర్యాంకు సాధించడము గొప్ప విషయమని తెలియజేశారు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగు తుందని తల్లిదండ్రులకు తెలియజేశారు , మరీన్నత ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిల్లలకు సూచించారు మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవాణి మేడం తమ తరపు నుంచి విద్యార్థినులకు బ్యాగులు అందజేయడం జరిగింది సమావేశంలో ప్రధాన ఉపాధ్యాయుడు విద్యార్థి విద్యార్థి నులకు మరియు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో జరిగే ప్రభుత్వం పథకాలు ఎస్ ఆర్ కె వి ఎం కిట్లు గురించి గుర్తుచేస్తూ అడ్మిషన్లు ప్రభుత్వ పాఠశాలలోనే చేయించాలని కోరడం జరిగింది. ఈ సన్మాన సభ లో ఉపాధ్యాయులు జాఫర్ సార్, సునీర్ సార్,మజహర్ సార్, మహబూబ్ బాష సార్, గౌస్పీర్ సార్,మధుర వాణి మేడం, పి ఈ టి వాణి మేడం పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన చెక్కు అందజేత



**వేలేరుపాడు : 24 జూన్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుపాడు మండలం చెరువు గొల్లగూడెం గ్రామం, రామవరం పంచాయతికి చెందిన సోయం లక్ష్మి వేలేరుపాడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో అకౌంట్ ఓపెన్ చేసుకుని పిఎమ్ జెజెబివై ఇన్సూరెన్స్ చేయించు కున్నారు, తరువాత ఆవిడ సహజ మరణం పొందారు ఈ మరణానికి గాను ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం ద్వారా ఈ వ్యక్తి యొక్క నామినీ అయిన కొడుకు సోయం, దుర్గారావు కీ రెండు లక్షల రూపాయల చెక్కు అందించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వేలేరుపాడు బ్రాంచ్ మేనేజర్ వి,రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, అలాగే వేలేరుపాడు సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు అయిన పి, వెంకన్నబాబు, బి, శివరామ ప్రసాద్, కే, ఉదయ్ లను ఇన్సూరెన్స్ అయ్యే విధంగా సహాయం చేసినందుకు అభినందించారు, నామిని అయిన సోయం, దురా రావు మాట్లాడుతూ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ కర్నూల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి, ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ వి, అశోక్ కుమార్ మరియు వేలేరుపాడు సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు పి, వెంకన్న బాబు, బి, శివరామ్ ప్రసాద్, కే, ఉదయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు పర్యవేక్షణ కమిటిలో నాకు స్థానం కల్పినందుకు

**జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు**

**కొట్టే శ్రీహరి**






**నందలూరు జూన్ 24 ప్రజా జ్యోతి** భారతదేశంలో ఏ రాజకీయ పార్టీలు చేయలేని విధంగా, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీ స్ఫూర్తిదాయక నాయకత్వంలో జనసేన పార్టీ బలోపేతం కోసం మీరు చేస్తున్న అహర్నిశ కృషికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. మీ ఆలోచనలు, మీ లక్ష్యాలను సాధించడంలో మేము కూడా మీతో పాటు నిబద్ధతతో పనిచేస్తామని ఈ సందర్భంగా వినయపూర్వకంగా తెలియ జేస్తున్నాను.నా మీద విశ్వాసం ఉంచి జనసేన పార్టీ సమాచార సేకరణ కమిటీలో రాజంపేట పార్లమెంట్ పర్యవేక్షణ కమిటి మెంబర్‌గానియమించినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు ఇచ్చిన ఈ బాధ్యతను నీతి, నిజాయితీతో నిర్వర్తిస్తూ, పార్టీ అభివృద్ధికి నా శక్తి మేరకు కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**ఐదుగురు అరెస్ట్**



**తాళ్లపూడి, జూన్ 24 , ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ శివారులో కొంత మంది వ్యక్తులు కోత- బంతి అనే జూదం ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు తాళ్లపూడి ఎస్సై టి. రామకృష్ణ సిబ్బందితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో ఐదుగురు నిందితుల నుండి మొత్తం రూ.16100/- నగదును మరియు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యక్రమాలు, కోడిపందాలు, పేకాట వంటివి నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు మండలంలో ఎప్పటికప్పుడు డ్రోన్ నిఘాతో పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు ఈ దాడులలో ఎస్సై తో పాటు స్టేషన్ సిబ్బంది ఉన్నారు

# ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి

**ఏఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను**

**గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతిపత్రం అందజేత**



**ఎటపాక, జూన్ 24 (ప్రజాజ్యోతి):** ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ఎల్‌టీఆర్ 1/70, పెసా చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల నిర్వహించిన ఏఎస్పీ రాష్ట్ర మహాసభల్లో ఆమోదించిన తొమ్మిది కీలక తీర్మానాలతో కూడిన వినతిపత్రాన్ని బుధవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి ఎం .ఎం. నాయక్ కు అందజేశారు. ఈ సందర్భంగా కుంజా శ్రీను మాట్లాడుతూ, ఐదో షెడ్యూల్ ప్రాంతాలకు సంబంధించిన నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనేతరుల అక్రమ వలసలను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్‌టీఆర్ చట్టాలను ఉల్లంఘించి గిరిజనేతరులు సంపాదించిన అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని కోరారు. అలాగే ఎల్‌టీఆర్ 1/70 చట్టానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో దాఖలైన కేసులపై రాష్ట్ర ప్రభుత్వం బలమైన ప్రతివాద పత్రం దాఖలు చేసి ఆదివాసీల హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఏజెన్సీ ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు మైదాన ప్రాంతాలకు భిన్నంగా ఉంటాయని, విద్యార్థుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకుని పాఠశాలలను మూసివేయడం లేదా విలీనం చేయడం సరైన విధానం కాదని కుంజా శ్రీను పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లోని ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ఆశ్రమ పాఠశాలను యథాతథంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. శ్రీకాకుళం జిల్లా మెల్లియాపుట్టి కేంద్రంగా కొత్త ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, ఏజెన్సీ ప్రాంతాల్లో మైనింగ్ మాఫియా దోపిడీని అరికట్టాలని, ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఆదివాసీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని పక్షంలో రాష్ట్రంలోని అన్ని గిరిజన సంఘాలను ఏకం చేసి ఐక్య కార్యాచరణతో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని కుంజా శ్రీను హెచ్చరించారు.

# పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి.!

**రు. 2 లక్షలు వరకు రుణమాఫీ చేయాలి!**

**నీటి ప్రాజెక్టు సత్వరం పూర్తి చేయాలి!!**

**30 తేది న విజయవాడ లో జరిగే రైతుధర్నా జయప్రదం చేయండి! ఎపి రైతు సంఘం**



**రాయచోటి జూన్ 24 ప్రజా జ్యోతి** రైతులు పండించే అన్ని రకాల పంటలకు గిట్టుబాటు కల్పించాలని డిమాండ్ తో ఈనెల 30 తేదీన రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగే ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఎపి రైతు సంఘం పిలుపిచ్చింది.ఈ మేరకు రాయచోటి నియోజకవర్గం రైతు సంఘం సమావేశం వంగిమల్ల రంగా రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో జరిగిన సదస్సు లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. రామానాయుడు,, రైతు సంఘ నేత డా. టి. జనార్దన్,, ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు,, కౌలు రైతులు రుణ భారం నుండి విముక్తి కావడానికి తెలంగాణా తరహాలో రు..2 లక్షల వరకు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రాయలసీమ ఉధ్యాన హబ్ అంటూ ఊదరగొట్టడం తప్ప నేడు, మామిడి బొప్పాయిఅరటిఉల్లి, నిమ్మ రైతులు గిట్టుబాటు ధరకు రోడ్డెక్కే స్థితి కల్పించబడిందని అన్నారు. వృద్ధాప్యం లో అన్నదాత కు ఆదుకొనేందుకు 50 సంవత్సరాలు పైబడిన రైతులకు రు. 10 వేలు పెన్షన్ చెల్లించాలని కోరారు.. పంటల బీమా పథకం అమలు చేసి ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్నమయ్య జిల్లా లో కూడా మామిడి రైతులకు రు 4 సబ్సిడీ అందజేయాలని ఫ్యాక్టరీ యజమాన్యం, అక్రమాలు కట్టడి చేసి ప్రభుత్వ కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.సిపిఐ, జిల్లా కార్యదర్శి మహేష్,, యంఆర్ పియస్ నేత రామాంజనేయులు మాట్లాడు తూ రైతులు జూన్ 30 న రైతు సంఘం చేపట్టే ఛలో విజయవాడ కు పెద్దసంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో, సిపిఐ,, ఏరియా కార్యదర్శి, శ్రీనివాస్ , గిరిజన రాష్ట్ర నేత విశ్వనాథ్ నాయక్, లు ప్రసంగించారు. కార్యక్రమం లో రైతుసంఘం ఏరియా అధ్యక్షులు హరినాథ్ నాయుడువిష్ణువర్ధన్ రెడ్డి, రమణారెడ్డి రమణషబ్బీర్ బాషా, బ్రహ్మానంద రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఏడుగురాళ్లపల్లి సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఇన్స్పెక్టర్ నికాయల్



**చింతూరు జూన్ 24 ప్రజాజ్యోతి** చింతూరు మండలం సర్వేల గ్రామానికి చెందిన బొగ్గ పిచ్చమ్మ అనారోగ్యంతో అస్వస్థకు గురై రోడ్డు పక్కన పడిపోయి ఉండగా ఏడుగురాళ్ల పల్లి సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఇన్స్పెక్టర్ ని కాయల్ తన బృందంతో ఏరియా డామినేషన్ లో భాగంగా సరివల వైపు వెళుతుండగా పిచ్చమ్మ రోడ్డు ప్రక్కన అస్వస్థత తో పడిపోయి ఉండడాన్ని గమనించిన ఇన్స్పెక్టర్ నికాయల్ పిచ్చమ్మను లేపి తన వివరాలు అడగగా వృద్ధాప్యంలో తనకు తోడు ఎవరూ లేరని చెప్పడంతో చెల్లించి పోయిన ఇన్స్పెక్టర్ నికాయల్ తన దగ్గర ఉన్న మంచినీళ్లు త్రాగించి తనతో పాటు తెచ్చుకున్న ఆహారాన్ని తనకు తినిపించి మానవత్వాన్ని చాటుకున్నారు కొద్దిసేపటి తర్వాత కోలుకున్న పిచ్చమ్మను చికిత్స నిమిత్తం ఏడుగురాళ్లపల్లి పీహెచ్సీ కి తరలించి ఆమె యోగక్షేమాల గురించి అక్కడ ఉన్న పీహెచ్సీ సిబ్బంది రత్తమ్మ సిస్టర్ కు ఫోన్ చేసి తెలుసుకోవడం జరిగింది మానవత్వాన్ని చాటుకున్న పిడుగురాళ్ల పల్లి సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ ఇన్స్పెక్టర్ ని కాయల్ అలాగే ఆయన బృందాన్ని గ్రామస్తులు ప్రజలు అభినందించడం జరిగింది ఇన్స్పెక్టర్ ని కాయల్ ఇటువంటి మరిన్ని మంచి పనులు ఎన్నో చేయాలని గ్రామస్తులు కోరుకోవడం జరిగింది

# రామాపురంలో వైఎస్సార్సీపీ బీఎల్ఏలకు మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి దిశానిర్దేశం





**రామాపురం జూన్ 24 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు కీలక సూచనలు చేశారు. పార్టీ బలోపేతానికి బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, వైఎస్సార్సీపీ సిద్ధాంతాలు మరియు పార్టీ లక్ష్యాలను గ్రామస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని బీఎల్ఏలకు సూచించారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రతి బూత్‌లో ఓటరు జాబితాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, పార్టీ అనుకూల ఓటర్లతో నిరంతర సంబంధాలు కొనసాగించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మండల కన్వీనర్ గడికోట జనార్దన్ రెడ్డి,జెడ్పీటీసీ మాసన వెంకటరమణ,బీఎల్ఏలు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీ లు, అన్ని గ్రామాల వార్డు మెంబర్లు మండలంలోని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వి బి గ్రామ్ జి ఉపాధి హామీ సిబ్బంది తో ఎంపీడీవో సూర్యనారాయణ సమీక్ష సమావేశం..




**కంబదూరు జూన్ 24:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,**కంబదూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయం నందు ఎంపిడిఓ ఛాంబర్ లో బుధవారం వీబీ గ్రామ్ జీ ఉపాధి హామీ సిబ్బంది తో స్థానిక ఎంపిడిఓ సూర్యనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు.2026 -2027 వ ఆర్థిక సంవత్సరం లో ఉపాధి హామీ కింద చేపట్టిన జలధార , జలహారతి , పూడిక తీత పనులను జూలై 7 లోగా పూర్తి చేయాలని ఆయన కింది స్థాయి సిబ్బందిని ఆదేశించారు.శ్రామికులకు వారి జాబ్ కార్డ్ ప్రకారం ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఆయన సూచించారు.అదేవిధంగా శ్రామికులు చేసిన పని తగ్గట్టుగా వారికి వేతనం జమ అయ్యేలా చూడాలన్నారు. శ్రామికులు ప్రతి రోజు ముఖ హాజరు తో పనులు చేస్తే ,బిల్లులు పడతాయి, లేకపోతే బిల్లులు పడవు అని గ్రామాలలో అవగాహన కల్పించాల ని, ఇందుకు క్షేత్ర స్థాయి అధికారులు తగిన తోడ్పాటు అందించాలని ఆయన అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఏ పీ ఓ శ్రీదేవి, సాంకేతిక, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ...!!



**జి.కొండూరు :( జూన్ 24,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ బీసీ కాలనీలకు వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈసారి బంగారం ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ....జి.కొండూరు గ్రామములోని గడ్డమణుగు రోడ్డు నుండి బీసీ కాలనీలకు వెళ్లే రోడ్డు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలపడంతో ఆమె మండల పరిషత్ నిధుల నుండి 4 లక్షల రూపాయలు మంజూరు చేసి ఈ రోజు అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపీటీసీ సభ్యులు కందుల యేసురాజు మాజీ కే డి సి సి బ్యాంకు వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు మాజీ సర్పంచ్ మండల అరుణ,వేములకొండ సాంబయ్య గ్రామ పార్టీ అధ్యక్షుడు విష్ణు,నారే ప్రసాద్, పలగాని నాగేంద్రం, పలాగాని గోపాలరావు, పజ్జురు నాగ మల్లేశ్వరరావు బడుగు చిన్ని, బడుగు కృష్ణ,మండల యాకోబు, రాంభూపాల్ రెడ్డి, తియ్యగురా శంకర్ రెడ్డి,బళ్ళ పంగిడయ్య, బట్టపర్తి శేఖర్, బాదినేని సురేష్ శివ శోభన్, వేములకొండ నవీన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచిన సబీల్



**హిందూపురశీ : ప్రజా జ్యోతి న్యూస్: జూన్ 24:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హిందూపూర్‌కు చెందిన సాజిదా అనే మహిళకు అత్యవసర శస్త్రచికిత్స కోసం అవసరమైన ౸ం రక్తాన్ని సోమవారం అర్ధరాత్రి సమయంలో అందించారు.ట్రస్ట్ విజ్ఞప్తికి స్పందించిన నికంపల్లి సబీల్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన ౸ం రక్తాన్ని దానం చేసి ప్రాణదాతగా నిలిచారు ఇప్పటివరకు ఆయన ఆరు సార్లు రక్తదానం చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారుఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎండీఎస్ అమన్ మాట్లాడుతూ అవసరమైన వారికి 24 గంటల సేవలు అందించేందుకు ట్రస్ట్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు రక్తదాత సబీల్‌కు ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## సిద్దాపురం రైతుల కష్టాలకు గ్రావెల రోడ్డు మోక్షం



**హాలహర్వి జూన్ 24, ప్రజాజ్యోతి:-** హాలహర్వి మండలం సిద్దాపురం గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న పొలాలకు వెళ్లే దారి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో గత నాలుగైదు సంవత్సరాలుగా రైతులు పొలాలకు వెళ్లే దారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని. ఈ సమస్యకు పరిష్కారం చూపుతూ గూళ్యం మల్లన్న పూజారి ఆధ్వర్యంలో సిద్దాపురం కాలువ తుమ్ మెంబర్ గోరవర మైలారి గ్రామ నాయకుల సహకారంతో పొలాలకు వెళ్లే రోడ్డుకు గరుసు వేయడం జరిగింది.గ్రామ నాయకులు మాట్లాడుతూ, రైతులకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఈ రోడ్డు పని చేపట్టామని తెలిపారు. దీంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా వర్షాకాలంలో పొలాలకు వెళ్లలేక నానా ఇబ్బందులు పడ్డామని, ఇప్పుడు రోడ్డు వేయడంతో తమ సమస్య తీరిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికి ఇలాంటి పనులు మరిన్ని చేపడతామని గూళ్యం మల్లన్న పూజారి,గోరవర మైలారి,లెపాక్షి తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్దాపురం గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో వేలాడుతున్న ప్రయాణికులు

**చేతులు కాలాక ఆకులు పట్టుకుంటారా?**

**ఆర్టీసీ వారు పాటించండి**



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలంలోని పల్లం గ్రామం నుండి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కేంద్రమైన కాకినాడకు ప్రతిరోజు వెళ్లే ఆర్టీసీ బస్సు లో ప్రయాణికులు వేలాడుతూ వెళ్తున్నారు. పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కుతున్నారు. దీంతో ఫుట్ పాత్ పై వేలాడుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. గతంలో ఒక మహిళ ఫుట్ పాత్ నుండి క్రిందికి పడిపోయింది. స్థానికులు ఆమెను ఆసుపత్రిలో జాయిన్ చేశారు. ఆమెకు కాల్ విరిగిపోయింది. ఆర్టీసీ సిబ్బంది పట్టించుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా కళాశాలలకు వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు ఈ బస్సు ఫుట్ పాత్ పై ప్రయాణం చేస్తున్నారు.ఈ బస్సు పల్లం లో బయలు దేరినప్పుడే ప్రయాణికులతో కిటకిటలాడుతుంది. కొంతమంది ప్రయాణి కులకు చెందిన చేపల లోడు, ఇతర సామగ్రితో బస్సు నిండు పోతుంది. మండల కేంద్రమైన కాట్రేనికోన గేట్ సెంటర్ కు వచ్చేసరికి మరింత మంది ప్రయాణికులు ఈ బస్సు పై ఆధారపడుతుంటారు. కాలేజీలు, ఆసుపత్రులు, ఇతర పనుల నిమిత్తం ఉమ్మడి జిల్లా కేంద్రమైన కాకినాడకు ప్రతిరోజు మండలంలోని పలు ప్రాంతాల నుండి ప్రయాణికులు కాకినాడ వెళుతుంటారు. వీరంతా ఈ బస్సు పైనే ఆధారపడుతుంటారు. ముఖ్యంగా ఆసుపత్రికి వెళ్లే రోగులు ఈ బస్సులో ప్రయాణం చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పల్లంకుర్రు నుండి రాజమండ్రి వెళ్లే సర్వీస్ ను ఆర్టీసీ రద్దు చేసింది. ఈ బస్సు కోసం వేచి ఉండే ప్రయాణికులు కూడా మహిపాలా చెరువు వరకు కాకినాడ బస్సు పైనే ఆధారపడుతున్నారు. పల్లంకుర్రు నుండి కాకినాడకు మరో అదనపు బస్సును ఉదయం వేళలో నడపాలి అన్న డిమాండ్ మండల ప్రజల నుండి వినిపిస్తుంది. ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు చొరవ చూపాలని వీరు అభిప్రాయపడుతున్నారు.

# విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే కూటమి ధ్యేయం
- ప్రతీ నియోజకవర్గానికి ఒక మెరుగైన రెసిడెన్షియల్ విద్యా కేంద్రం 10 కొత్త రెసిడెన్షియల్ పాఠశాలల మంజూరు
- సీఎం చంద్రబాబు నాయుడికి , విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ , బీసీ సంక్షేమ శాఖామంత్రి సవిత కు అభినందనలు తెలియజేసిన రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**కూటమి ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా 10 కొత్త మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మను ఆంధ్ర ప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణారావు వడ్డెర చైర్మన్ మల్లె ఈశ్వర రావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి , విద్యా శాఖామంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలుపుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎరుబోతు రమణారావు మట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేద, గ్రామీణ వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన బోధన, సురక్షితమైన వసతి, ఆధునిక సౌకర్యాలు, డిజిటల్ విద్య గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టణ స్థాయి విద్యను అభ్యసించి, ముందంజలో నిలవాలనే దృక్పథంతో ఈ రెసిడెన్షియల్ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గానికి ఒక నాణ్యమైన రెసిడెన్షియల్ విద్యా కేంద్రాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా నాయకులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయాలు చేత కాక కుల రాజకీయాలు చేస్తారా..? తస్మాత్ జాగ్రత్త..

**--వైసీపీ కాపు నాయకులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు కౌంటర్**




**కాకినాడ జిల్లా జూన్ 24 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జగ్గంపేట, వైసీపీ కాపు నాయకులకు జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు గట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా జగ్గం సీనియర్ జనసేన నాయకులు, మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్ మాట్లాడుతూ వైసీపీ కాపు నాయకులు ఇటీవల చేస్తున్న విమర్శలు,అసత్య ఆరోపణలను జగ్గంపేట జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.రాజకీయ ప్రయోజనాల కోసం కాపు సామాజిక వర్గాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేయడం బాధాకరమని అన్నారు.పవన్ కళ్యాణ్‌కు కాపు కులాన్ని అంటగట్టి కులముద్ర వేయాలని ప్రయత్నిస్తున్న వారికి స్పష్టంగా చెబుతున్నాం.జనసేన పార్టీ ఏ ఒక్క కులం కోసమో పెట్టిన పార్టీ కాదని, ఒక ప్రాంతం కోసం,ఒక మతం కోసం,ఒక కులం కోసం పుట్టిన పార్టీ కాదని,దేశం కోసం జాతీయవాదాన్ని బలంగా వినిపించే నాయకుడు పవన్ కళ్యాణ్ అని గుర్తు చేశారు.వైసీపీ కాపు నాయకులు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీపై చేసిన సవాల్‌పై స్పందిస్తూ 2024 ఎన్నికల్లో మీరు చేసిన సవాల్‌ను ముందుగా నిలబెట్టుకుని తర్వాతే నానాజీపై మాట్లాడాలని హితవు పలికారు.అలాగే మాజీ ఎంపీ వంగా గీత సంస్కారం గురించి మాట్లాడుతుంటే సిగ్గేస్తుందని వ్యాఖ్యానించారు.గతంలో ద్వారంపూడి..చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌పై బూతులు మాట్లాడినప్పుడు పక్కనే ఉన్నారుగా.. అప్పుడు మీ సంస్కారం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్‌కు సొంత నియోజకవర్గం లేదని ఎద్దేవా చేస్తున్న తోట నరసింహంకి గతంలో పెద్దాపురంలో పోటీ చేసిన విషయం మరిచిపోయారా అని గుర్తు చేశారు.ఒక దేశ పౌరుడిగా ఎవరైనా ఎక్కడినుంచైనా పోటీ చేయవచ్చనే విషయం కూడా వైసీపీ నాయకులకు తెలియకపోవడం సిగ్గుచేటని అన్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కాపులను గుర్తు చేసుకోలేదని,జగన్ రెడ్డి ప్రభుత్వం కాపు రిజర్వేషన్ 5 శాతం తొలగించినప్పుడు,కాపు కార్పొరేషన్ నిధులు విడుదల చేయలేకపోయినప్పుడు,కాపు రిజర్వేషన్ ఇవ్వలేమని చెప్పినప్పుడు ఈ కాపు నాయకులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు.ఎవరి మోచేతి నీళ్లు తాగుతున్నారని నిలదీశారు. జనసేన పార్టీ స్థాపన నుంచే అన్ని వర్గాల అభివృద్ధి, సామాజిక న్యాయం,యువతకు అవకాశాలు,పారదర్శక పాలన కోసం పనిచేస్తోందని తెలిపారు.కాపు సామాజిక వర్గ అభ్యున్నతికి ఎవరు ఏమి చేశారో ప్రజలకు బాగా తెలుసని అన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే కాపుల గురించి మాట్లాడి, అధికారంలో ఉన్నప్పుడు వారి సమస్యలను విస్మరించిన చరిత్ర వైసీపీదేనని విమర్శించారు.కాపు రిజర్వేషన్లు ఉపాధి అవకాశాలు, విద్యా ప్రోత్సాహం,ఆర్థిక సాధికారత వంటి అంశాలపై వైసీపీ ప్రభుత్వం చేసిన వాగ్దానాలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజల ముందు వచ్చి చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలపై సమాధానం చెప్పాల్సిన వైసీపీ నాయకులు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు జనసేనపై విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు.కాపు సమాజాన్ని రాజకీయ స్వార్థం కోసం ఉపయోగించుకునే ఓటు బ్యాంకుగా చూడటం సరికాదని,వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ప్రజలు ఎప్పటికీ సహించరని తెలిపారు.జనసేన పార్టీ ప్రజల పక్షాన, కాపు సమాజంతో సహా అన్ని వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు.వైసీపీ నాయకులు ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్,మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజ్, పిఎసిఎస్ డైరెక్టర్ పాలిసెట్టి సతీష్, ఏఎంసి డైరెక్టర్లు గవిని దుర్గాప్రసాద్,సింగలూరి రామ్ దీప్, పిడుగు జయబాబు యువత అధ్యక్షులు మొగిలి గంగాధర్, ఐటీ వింగ్ సూరపురెడ్డి నరేష్,గ్రామ అధ్యక్షులు దారబల్ల సద్గురు మూర్తి,ఎస్సీ సెల్ అధ్యక్షులు రామిరెడ్డి,ఉలిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ పాఠశాలలో ముగిసిన ప్రవేశ పరీక్షలు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** శ్రీకాకుళం జిల్లా పాతపట్నంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మిగులు సీట్ల భర్తీ కోసం బుధవారం ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రత్నకుమారి తెలిపారు. ఆమె వెల్లడించిన వివరాల ప్రకారం, 6వ, 7వ, 8వ, 9వ తరగతులలో ఉన్న మొత్తం 51 మిగులు సీట్ల భర్తీ కోసం ఈ ప్రవేశ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 75 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు. పరీక్షను ప్రశాంత వాతావరణంలో, అన్ని నిబంధనలను పాటిస్తూ సక్రమంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రవేశ పరీక్ష అనంతరం నిబంధనల మేరకు త్వరలోనే మెరిట్ జాబితాను రూపొందించి అర్హులైన విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

## కాట్రేనికోన అన్న క్యాంటిన్ ను సందర్శించిన ఎంపిడిఓ బి రాజేశ్వరరావు




**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన ఆకలి లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే అన్న క్యాంటీన్ ల ధ్యేయమని కాట్రేనికోన ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు కొనియాడారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కాట్రేనికోన అన్న క్యాంటీన్ ను ఆయన బుధవారం సందర్శించారు. పలువురితో మాట్లాడి భోజనం నాణ్యత గూర్చి ఆరాతీశారు. స్వయంగా భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం టోకెన్ల వారీగా ఆన్లైన్ వివరాలు పరిశీలించారు, సదరు సందర్శనలో మండల పరిషత్ జూనియర్ సహాయంకులు పృథ్వి, కాట్రేనికోన పంచాయతీ కార్యదర్శి జె వి సత్యన్నారాయణ, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో హిట్లర్ పాలన

**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హిట్లర్ తరహా పాలన సాగిస్తోందని, ఖమ్మం జిల్లాలో పేదల ఇళ్లను కూల్చివేస్తూ దమనకాండకు పాల్పడుతోందని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేదలకు రక్షణగా నిలవాల్సింది పోయి, ల్యాండ్ గ్రాబర్‌గా వ్యవహరిస్తున్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు.రఘునాథపాలెంలో ఇళ్ల స్థలాల నిర్వాసితులతో నిర్వహించిన సమావేశంలో హరీశ్ రావు మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రఘునాథపాలెం పరిధిలోని సర్వే నంబర్ 218లో 625 నిరుపేద కుటుంబాలకు ఇళ్ల పట్టాలు అందజేసి, గృహలక్ష్మి పథకం కింద లబ్ధి చేకూర్చామని ఆయన గుర్తుచేశారు. నిరుపేదలు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణాలు చేపడితే, ప్రస్తుత ప్రభుత్వం జేసీబీలతో వాటిని కూల్చివేయడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన చింతకాని మండలంలో నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ'ను 'రైతుల క్షమాపణ సభ'గా మార్చుకోవాలని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. రైతుబంధు చెల్లింపులు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్ల అంశాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, పలువురు ఎమ్మెల్సీలు, ఇతర బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. గత కొంతకాలంగా రెవెన్యూ మంత్రికి వ్యతిరేకంగా భూ, మైనింగ్ సమస్యలపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్న నేపథ్యంలో హరీశ్ రావు చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## రాయదుర్గం భూములపై వెనక్కి తగ్గిన ఎస్ బీఐ

**హైదరాబాద్ :** గత కొన్ని రోజులుగా తెలంగాణ ప్రభుత్వం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మధ్య చర్చనీయాంశంగా మారిన రాయదుర్గం భూవివాదం పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇరు వర్గాల మధ్య జరిగిన వరుస చర్చల తర్వాత ఉద్రిక్తతలు తగ్గినట్లు సమాచారం. తాజాగా ఎస్‌బీఐ తీసుకున్న నిర్ణయాలతో ఈ వ్యవహారం త్వరలోనే ముగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి.విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎస్‌బీఐ సానుకూలంగా స్పందించింది. ఈ భూముల వ్యవహారానికి సంబంధించి హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌ను వెనక్కి తీసుకోవడానికి బ్యాంక్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో వివాదాస్పద భూమికి బదులుగా ప్రభుత్వం సూచించిన 2.5 ఎకరాల ప్రత్యామ్నాయ స్థలాన్ని స్వీకరించేందుకు కూడా అంగీకారం తెలిపినట్లు సమాచారం.ఈ పరిణామాల నేపథ్యంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) అధికారులు, ఎస్‌బీఐ ప్రతినిధుల మధ్య మరోసారి సమావేశం జరగనుంది. ఈ భేటీలో మిగిలిన అంశాలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. చర్చలు సానుకూలంగా ముగిస్తే భూ వివాదానికి పూర్తి స్థాయిలో తెరపడే అవకాశం ఉంది.ఇక ఈ వివాదం కారణంగా ఎస్‌బీఐపై తెలంగాణ ప్రభుత్వం గతంలో కఠిన వైఖరి అవలంబించింది. ప్రభుత్వ శాఖలకు చెందిన పలు లావాదేవీల విషయంలో పరిమితులు విధిస్తూ అంతర్గతంగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఈ వ్యవహారం రాజకీయ, ఆర్థిక వర్గాల్లో కూడా చర్చకు దారితీసింది.అయితే ఇప్పుడు పరిస్థితి మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఎస్‌బీఐ వైఖరిలో మార్పు రావడంతో ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. బ్యాంక్‌తో కొనసాగుతున్న ప్రభుత్వ లావాదేవీలను తిరిగి సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ప్రభుత్వ గ్రాంట్ల నిర్వహణతో పాటు ఎస్‌బీఐకి ఉన్న లీడ్ బ్యాంక్ హోదాను కూడా కొనసాగించే అవకాశాలు ఉన్నాయి.హైకోర్టులో తదుపరి విచారణ పూర్తయిన తర్వాత ఈ అంశంపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అప్పటివరకు ఇరు పక్షాలు చర్చల ప్రక్రియను కొనసాగించే అవకాశముంది.

## ఇంత అలసత్వమా?

నిర్వహించిన టీపీసీసీ జూమ్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ సాధారణ అంశం కాదని, పేద ప్రజల హక్కులతో ముడిపడి ఉన్న కీలక ప్రక్రియ అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కొందరి తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఆయన..

# వైసీపీ నేతలు కుల రాజకీయాలు మానుకోవాలి

-మేడిశెట్టి బాబీ
--ప్రజల మద్దతు తట్టుకోలేకనే వైసీపీ కుట్రలు
--పవన్ కళ్యాణ్‌ను కులానికి పరిమితం చేయడం సరికాదు
--వైసీపీ అహంకార ధోరణి మార్చుకోవాలి
--విద్వేష రాజకీయాలను ప్రజలు తిరస్కరించాలి
ఎన్నికల తీర్పు నుంచి వైసీపీ గుణపాఠం నేర్చుకోవాలి
-- కత్తిపూడిలో జనసేన నేతల విమర్శలు




**శంఖవరం జూన్ 24,(ప్రజాజ్యోతి న్యూస్ ):**రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు జనసేన పార్టీ అధ్యక్షుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై చేస్తున్న విమర్శలు పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని జనసేన పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబి తీవ్రంగా మండిపడ్డారు.కత్తిపూడిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆదరణ రోజురోజుకూ పెరుగుతున్న కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోలేక వైసీపీ నాయకులు కులాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన వారు కుల రాజకీయాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూడడం దురదృష్టకరమన్నారు.పవన్ కళ్యాణ్‌ను ఒక కులానికి పరిమితం చేసే ప్రయత్నాలను జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు.పవన్ కళ్యాణ్ అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడే నాయకుడని,ఆయనపై చేసే వ్యక్తిగత విమర్శలను ప్రజలు కూడా అసహ్యించుకుంటున్నారని పేర్కొన్నారు.సమాజంలో విభేదాలు సృష్టించి రాజకీయంగా మనుగడ సాగించాలనే వైసీపీ ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని అన్నారు.గత ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు నుంచి వైసీపీ ఎలాంటి గుణపాఠం నేర్చుకోలేదని,ఇదే అహంకార ధోరణి కొనసాగితే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా గెలుచుకోవడం కష్టమవుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం,లింగంపర్తి సొసైటీ చైర్మన్లు దాసం శేషారావు,పెంటకోట మోహన్, తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండల జనసేన అధ్యక్ష,ఉపాధ్యక్షులు,గాబు సుభాష్,తలపంటి బుజ్జి, ప్రత్తిపాడు మండల జనసేన అధ్యక్షుడు రామకుర్తి కామేష్,తలపంటి బుజ్జి, నాయకులు బంక కోదండరాం,సయ్యద్ గఫూర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేక వైసీపీ నాయకులు కులాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్ర ప్రజలు అభివృద్ధి,సంక్షేమాన్ని కోరుకుంటున్నారని,విద్వేష రాజకీయాలను కాదని అన్నారు. కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రజల ఐక్యత కోసం జనసేన పనిచేస్తోందని,సమాజాన్ని విభజించే రాజకీయాలను ప్రజలు తిప్పికొట్టాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంగిరెడ్ల మణికంఠ, ఆకుల నాని,దలే జ్యోతి,పిల్లా పద్మరాజు, తుమ్మల సత్యేంద్ర, మాగాపు వీరబాబు,కీర్తి కుమార్, తంతపురెడ్డి జయగంట, సర్పం జయబాబు,కోన సతీష్, కుందల సాయి,సైతిన సాయి, పిల్లి దుర్గ, గౌతు బుజ్జి,దొడ్డి శ్రీను,కర్రి వీరబాబు, మట్టపర్తి గణేష్,సాల వీరబాబు,వర్రపు శ్రీనుబాబు, ఎజ్జు బుజ్జి,తేజ, పోసిన శ్రీను, కోటి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు దూరంగా ఉండిబంగారు భవిష్యత్ నిర్మించుకోండి





## ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం పాతపట్నం** విద్యార్థులకు ఎక్సైజ్ శాఖ పిలుపు ఈ నెల 26వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం ను పురస్కరించుకొని పాతపట్నంలోని పీఎం శ్రీ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించినట్లు పాతపట్నం ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రత్న కుమారి మాట్లాడుతూ "నశా ముక్త భారత్ వికసిత భారత్" కార్యక్రమం భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కార్యక్రమమని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని తెలిపారు. యువత సరదాగా లేదా స్నేహితుల ఒత్తిడికి లోనై మాదకద్రవ్యాలకు బానిసై తమ భవిష్యత్తును, దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసుకుంటున్నారని, దీనిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి శ్రీ తిరుమల రావు మాట్లాడుతూ యువత మొదట సరదా కోసం సిగరెట్, బీడీ, ఖైనీ, గుట్కా వంటి అలవాట్లను ప్రారంభించి, క్రమంగా గంజాయి, హెరాయిన్, కొకైన్, బ్రౌన్ షుగర్ వంటి ప్రమాదకర మాదకద్రవ్యాలకు బానిసలై తమ ఆరోగ్యాన్ని, కుటుంబాలను, సమాజాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, దేశ భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ"నశా ముక్త భారత్ – వికసిత భారత్" కార్యక్రమం విజయవంతం కావాలంటే ప్రతి ఒక్కరి సహకారం అవసరమని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాలను కలిగి ఉ న్నా, రవాణా చేసినా, విక్రయించినా లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ బానిసైన వ్యక్తులు తమ దృష్టికి వచ్చినట్లయితే 14446 జాతీయ మాదకద్రవ్య విముక్తి హెల్ప్ కు కాల్ చేసి ఉచిత సలహా, కౌన్సెలింగ్ మరియు పునరావాస కేంద్రాల వివరాలు పొందవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును మాదకద్రవ్యాల కారణంగా నాశనం చేసుకోకుండా వాటికి దూరంగా ఉండి ఇతరులను కూడా అవగాహన పరచాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అందరితో ప్రతిజ్ఞలు కూడా చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా రాజన్న కోడెల పంపిణీ

పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం
ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
అర్హతలు ఉన్న వారికే 120 జతల జీవాల పంపిణీ



**రాజన్న సిరిసిల్ల :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జల వనరుల పెంపుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలి

**రాయచోటి :** అన్నమయ్య జిల్లాలో జల వనరుల పెంపునకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. బుధవారం మదనపల్లె కలెక్టరేట్లోఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅన్నమయ్య జిల్లాలో రానున్న వర్షాలను సమర్థవంతంగా వినియోగించుకుని జల వనరుల పెంపు దిశగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారుబుధవారం మదనపల్లి కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన ప్రత్యేక అధికారులు, డ్వామా, ఇరిగేషన్, సాగునీటి శాఖ ఏఈలు, ఏపీడీలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జల వనరుల పరిరక్షణ, వర్షపు నీటి నిల్వ, ప్రవాహాల మళ్లింపు, చెరువుల పునరుద్ధరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాల అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ. జిల్లాలో వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అధికారులు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులను అత్యంత ప్రాధాన్యంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ నెల చివరి వారానికి చేరుకున్నప్పటికీ జిల్లాలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే సుమారు 52 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. ఈ పరిస్థితి కొనసాగితే తాగునీరు, సాగునీటి సమస్యలు తీవ్రంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశమున్నందున చెరువులు, జల వనరులు, భూగర్భ జలాల పునరుద్ధరణకు సంబంధించిన అన్ని క్షేత్రస్థాయి ధృవీకరణ (ఫీల్డ్ వెరిఫికేషన్) పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వర్షపు నీరు ఒక్క శాతం కూడా వృథా కాకుండా నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాటర్‌షెడ్, సోర్స్ కనెక్షన్లు, క్రాస్ కనెక్షన్లు, బేసిన్ ట్రాన్స్‌ఫర్‌కు సంబంధించిన మ్యాప్‌లను పరిశీలించి అవసరమైన పనులను వెంటనే అమలు చేయాలన్నారు. ఇప్పటికే మంజూరైన పనులను వేగవంతం చేయడంతో పాటు అవసరమైన చోట టెండర్ల ప్రక్రియను ముందస్తుగా ప్రారంభించాలని సూచించారు. అదేవిధంగా, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు దాతలను (డోనర్స్) విస్తృతంగా సమీకరించాలని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రాబోయే వర్షాకాలాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రధాన నదుల్లో పూర్తి స్థాయి ప్రవాహాలు ప్రారంభమయ్యే వరకు చిన్న వాగులు, స్ట్రీమ్స్, సీజనల్ వాటర్ ఛానల్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వృథాగా వెళ్లిపోతున్న నీటిని చెరువులు, ట్యాంకులు, రిజర్వాయర్లకు మళ్లించడం ద్వారా తాగునీరు, సాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ట్యాంక్ టు ట్యాంక్ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొంటూ, ఫీడర్, లింక్ ఛానల్స్ అభివృద్ధి ద్వారా వరుసగా పలుచెరువులు నింపే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో ప్రధాన వాగులు, వాటి ప్రవాహ సామర్థ్యంపై పూర్తి స్థాయి మ్యాపింగ్ సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాలో తాగునీటి అవసరాలు, భూగర్భ జలాల పెంపు, సాగునీటి భద్రత దృష్ట్యా ప్రతి అధికారి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమన్వయంతో పని చేస్తే ఈ ఏడాది జల వనరులను గణనీయంగా పెంచే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, ఆర్డీవో శ్రీనివాస్, డ్వామా పిడి వెంకటరత్నం, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ నారాయణ, పశుసంవర్ధక శాఖ అధికారి, రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్సీ వెంకట్రామయ్య, ఎంపీడీవోలు, ఫారెస్ట్ అధికారులు, డ్వామా, ఇరిగేషన్, సాగునీటి శాఖ ఏఈలు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.



అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం, మదనపల్లె ప్రాంగణంలో క్యాంటీన్ నిర్వహణకు ఆసక్తి గల వ్యక్తులు / సంస్థల నుండి టెండర్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. కార్యాలయానికి వచ్చే అధికారులు, ఉద్యోగులు, సందర్శకులు మరియు ప్రజలకు నాణ్యమైన ఆహార సేవలు అందించే ఉద్దేశంతో క్యాంటీన్ నిర్వహణ చేపట్టనున్నట్లు తెలిపారు. టెండర్ నిబంధనల ప్రకారం క్యాంటీన్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు టెండర్ పొందిన వ్యక్తి లేదా సంస్థ స్వంత వ్యయంతో చేపట్టవలసి ఉంటుంది. నాణ్యమైన ఆహార పదార్థాలు, పరిశుభ్రత, సేవా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు 24-06-2026 నుండి 29-06-2026 సాయంత్రం వరకు తమ టెండర్ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ కార్యాలయం, మదనపల్లెలో సమర్పించవచ్చని తెలిపారు. టెండర్ల పరిశీలన 30-06-2026 ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని, ఏ టెండర్‌నైనా కారణం చూపకుండా అంగీకరించే లేదా తిరస్కరించే పూర్తి హక్కు జిల్లా పరిపాలనకు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఏదేని ఇతర వివరాలకు కలెక్టర్ వారి కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలోని మొత్తం 1,792 అంగన్వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇండక్షన్ స్టవ్‌లు మరియు వంట పాత్రలు సరఫరా చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మదనపల్లె కలెక్టరేట్‌లోని చాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామసముద్రం అంగన్వాడీ కార్యకర్తలకు కలెక్టర్ చేతుల మీదుగా ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలకు ఆధునిక వంట సౌకర్యాలు అందించడం ప్రభుత్వ సంక్షేమ దృక్పథానికి నిదర్శనమన్నారు. ఇండక్షన్ స్టవ్‌ల వినియోగంతో వంట ప్రక్రియ సులభతరం కావడంతో పాటు సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందజేసిన ఇండక్షన్ స్టవ్‌లను తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సీడీపీవోలు, సూపర్వైజర్లకు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రాల స్థాయిలో నిరంతర పర్యవేక్షణ నిర్వహించి సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి హైమావతి, సిడిపివోలు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల కోసం ఎంత చేసినా ఒక్క అడుగు మిగిలే ఉంటుంది

**జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ లో వెటా ఇండియా ఉమెన్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు కవిత మాట్లాడుతూ ఈ ప్రపంచమే మహిళలకు వ్యతిరేకంగా ఉంది. ఎంత కష్టపడినా ప్రతిభ చూపినా సరే మహిళకు ఎక్కడో అడ్డుకట్ట పడుతోంది. సమాజంలో మార్పు కోసం అందరూ కృషి చేయాలని అన్నారు. మహిళలు తమ లక్ష్యంపై నిర్ణయం తీసుకుంటే మీ మాట మీరే వినవద్దు. మహిళ సాధికారత కోసం వెటా ఇండియా సంస్థ, ఆ సంస్థ అధినేత ఝూన్సీ చేస్తున్న కృషి అభినందనీయం. మహిళల కోసం మనం ఎంత చేసినా సరే ఒక్క అడుగు మిగిలే ఉంటుంది. ఎంతో మంది మహిళలను పది మందికి ఉద్యోగాలు ఇచ్చే పారిశ్రామికవేత్తలుగా తయారు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇవ్వాళ ఇక్కడ జరుగుతున్న ఈ సదస్సుకు కూడా ఎన్నో రాష్ట్రాల నుంచి మహిళలు వచ్చారు. మహిళలంతా కూడా ఒక్కటే. మనమంతా ఒక్కటే కులం. ఇక్కడ ఉండేవి రెండే కులాలు.. ఒకటి మహిళల కులం, ఇంకొకటి మగవాళ్ల కులం. ఇవ్వాళ నేను ఒక మహిళ జడ్జి తో మాట్లాడుతూ మహిళ జడ్జిల సంఖ్య తక్కువ ఉందని అన్నాను. ఎగ్జామ్ రాసి వచ్చే మహిళ జడ్జిల సంఖ్య ఎక్కువగానే ఉంటున్నప్పటికీ ఆ తర్వాత పై స్థాయికి వెళ్లేందుకు మాత్రం వారికి అవకాశం రావటం లేదని చెబుతున్నారు. అంటే టాలెంట్, కష్టపడే గుణం ఉన్నప్పటికీ వాటి ఆధారంగా అవకాశాలు రావటం లేదు. అయినా సరే ఎంతో మంది మహిళలు ఇంటి పనులు చేసుకుంటూ కూడా ఉద్యోగాలు చేస్తున్నారు. మగవాళ్లతో పోటీ పడి మరి కష్టపడుతున్నారు.. కానీ మనకు ఎక్కడో ఒక చోట అడ్డుకట్ట ఉంటుందని అన్నారు. మంచి జాబ్ చేస్తూ ప్రమోషన్ వచ్చే సమయంలో పెళ్లి చేస్తారు. పెళ్లి, పిల్లలు అంటూ కొన్ని సంవత్సరాలు గ్యాప్ ఇచ్చాక మళ్లీ పని చేయాలంటే జూనియర్లుగా చేయాల్సి వస్తుంది. అంటే ఈ ప్రపంచమే మనకు బయాస్డ్ గా ఉంది. ఆడ, మగ సమతౌల్యం అనేది లేదు. మహిళ సాధికారత జరగాలంటే ప్రభుత్వం, ఫ్యామిలీ, సోసైటీ అందరూ హెల్ప్ చేయాలి. అన్ని రంగాల్లో 50 శాతం మహిళ ఉద్యోగులు ఉండాలని ప్రభుత్వం ఒక ఆర్డర్ ఇచ్చిన సరే ఫ్యామిలీ సహకరించదు. తెలంగాణ వచ్చాక పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు సాధించుకున్నాం. కానీ ఆ 33 శాతం కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ కావటం లేదు. అంటే మహిళలకు ఇంట్లో, సోసైటీ నుంచి సపోర్ట్ ఉండటం లేదు. ఇప్పటికీ కూడా కొంచెం భిన్నంగా ఉంటే అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.




నేను ఒక రాజకీయ నాయకురాలిగా ఏదైనా మాట్లాడితే లక్ష మంది వరకు నన్ను ట్రోల్ చేసే ప్రయత్నం చేస్తారు. నేను మాట్లాడిన అంశంపై కాకుండా జెండర్ బేస్డ్ గా మాట్లాడుతుంటారు. అంటే ఈ ప్రపంచమే మనకు వ్యతిరేకంగా ఉంది. వెటా లాంటి ఆర్గనైజేషన్స్ ద్వారా కొంత మార్పు వస్తుంది. ఇప్పటికీ 2026 లో కూడా మన రాష్ట్రంలో 15-19 ఏళ్లలో పెళ్లై అమ్మలు అయిన వాళ్లు 7.2 శాతం ఉన్నారు. ప్రభుత్వాలు టీనేజ్ మ్యారేజ్ లను తగ్గించేందుకు ఎంత ప్రయత్నం చేసిన సరే పెద్దగా మార్పు రావటం లేదు. హైదరాబాద్ లో కూడా టీనేజ్ మదర్స్ 2.7 శాతం ఉన్నారు. అంటే ఆడపిల్లలకు పెళ్లి చేసి పంపిస్తే మన బాధ్యత తీరిందని తల్లితండ్రులు భావిస్తున్నారు. సమాజంలో ఒక్క రోజులో మార్పు రాదు. అందుకు ఆడ, మగ అందరూ కృషి చేయాలి. ఇప్పుడున్న యువత సోషల్ మీడియాలో ఫాలోవర్స్, లైక్స్ కోసం ఆలోచిస్తోంది. అది అల్గరిథమ్ బేస్డ్ గా ఉంటుంది. అలా కాకుండా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఉండాలి. ఇంటర్ నెట్, ఇప్పుడొచ్చిన ఏఐ కూడా బయాస్డ్ గా ఉంటుంది. అంటే గతంలో మహిళల మీద ఉండే వార్తలను, అభిప్రాయాలను బట్టే ఏఐ సమాచారం అందిస్తుంది. అందుకే మీరు ఎలా ఉన్నారన్నది మ్యాటర్ కాదు. మీ మనసులో ఉన్న లక్ష్యం కోసం ఎలా కష్టపడతారన్నదే మ్యాటర్. నిర్ణయం తీసుకోనే వద్దు.. తీసుకుంటే మాత్రం మీ మాట మీరే వినకుండా కష్టపడాలని అన్నారు.

## ఏసీ బస్సుల్లో కూడా ఉచిత ప్రయాణం..

ఏపీ ప్రజలకు రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీపికబురు చెప్పారు. ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల్ని పల్లె వెలుగు సర్వీసుల్లాగే గ్రామాలకు కూడా నడుపుతామన్నారు. ఈ ఏసీ బస్సుల్లో కూడా స్త్రీ శక్తి పథకం అమలు చేస్తారు. 2029 నాటికి మొత్తం 5,210 బస్సులు ఆర్టీసీలోకి తీసుకుంటామన్నారు.. 2031 నాటికి ఆర్టీసీలో పూర్తిగా విద్యుత్, సీఎన్జీ బస్సులే ఉంటాయన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం ఇప్పటి వరకు 73.62 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలతో సూపర్ సక్సెస్ అయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉచిత బస్సు ప్రయాణలకు సంబంధించి సబ్సిడీ కింద రోజుకు రూ.8.50 కోట్లు చెల్లిస్తోందన్నారు. దివ్యాంగ శక్తి పథకానికి మంచి ఆదరణ వస్తోందని.. ఇప్పటి వరకు 38.22 లక్షల ప్రయాణాలు చేశారన్నారు. స్త్రీశక్తి, దివ్యాంగ శక్తి పథకాల అమలు చేసిన తర్వాత బస్సుల అక్యుపెన్సీ 69 శాతం నుంచి 92 శాతానికి పెరిగిందన్నారు. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులను మంజూరైనట్లు మంత్రి తెలిపారు. వచ్చే ఐదేళ్లలో మొత్తం 8321 విద్యుత్ బస్సులను జీసీసీ (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్) విధానం ద్వారా దశలవారీగా ప్రవేశపడతామన్నారు. పీఎం ఈ-బస్ సేవ పథకం కింద 750 విద్యుత్ బస్సుల్ని 11 నగరాల్లోని 12 డిపోలకు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ 750 బస్సులు ఆగస్టు నెల నుంచి దశల వారీగా అందుబాటులోకి వస్తాయన్నారు. కేంద్రం తిరుపతికి అదనంగా 300 ఈ-బస్సులను మంజూరు చేయగా.. టెండర్ల ప్రక్రియ మొదలైందన్నారు. కేంద్రానికి ఏపీ తరఫున పూర్వోదయ పథకం కింద బస్సుల కేటాయింపు కోసం ప్రతిపాదనలు పంపించామన్నారు. ఆర్టీసీకి సంబంధించిన భూమిని, ఆర్టీసీ డిపోను ఎవరికీ అప్పగించే ఉద్దేశం లేదన్నారు. ఆర్టీసీ పరిధిలోనే ఉంటాయన్నారు మంత్రి. ఆర్టీసీలోకి తీసుకొచ్చే ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో ఉద్యోగులు, కార్మిక సంఘాలు ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు రవాణాశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు. జీసీసీ విధానంలో ఆర్టీసీ యాజమాన్య హక్కులు, డ్రైవర్ల నిర్వహణ, ఆదాయ నిర్వహణ, కార్యకలాపాల పర్యవేక్షణ ఆర్టీసీ ఆధీనంలోనే ఉంటాయన్నారు. ఆ ఎలక్ట్రిక్ బస్సులకు సంబంధించి ప్రైవేటు భాగస్వామ్య సంస్థలకు బస్సుల నిర్వహణ, ఛార్జింగ్ పాయింట్ల మౌలిక సదుపాయాల నిర్వహణ మాత్రమే ఉంటుందన్నారు. ఈ విద్యుత్ బస్సులకు సంబంధించి ఆర్టీసీ డ్రైవర్లు, మెకానిక్‌లకు ప్రత్యేకంగా శిక్షణ అందిస్తామన్నారు..

## ఉద్యోగుల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథం..

**మెమో-57 చారిత్రాత్మక నిర్ణయం..**

**హర్షం వ్యక్తం చేసిన చీర్ల కిరణ్**

**అర్హులైన టీటీడీ ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ అమలు చేయాలి..**

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చీర్ల కిరణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెమో నెం.57 ద్వారా అర్హులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం (ఒపీఎస్ ) వర్తింపజేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించారు. ఉద్యోగుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపుతున్న మానవతా దృక్పథానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఎస్ అమలుకు ముందు నియామక ప్రక్రియ పూర్తయి, పరిపాలనా కారణాల వల్ల ఆలస్యంగా విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. అదే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానాలు (టీటీడీ)లో కూడా మేనేజ్‌మెంట్ పరమైన ఆలస్యాల కారణంగా 2004లో ఉద్యోగాలు పొందాల్సిన అనేక మంది అభ్యర్థులకు 2005లో నియామకాలు లభించాయని, దీంతో వారు పాత పెన్షన్ విధానానికి అర్హులైనా కొత్త పెన్షన్ విధానం (సిపిస్ ) పరిధిలోకి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. మెమో-57 స్ఫూర్తిని కొనసాగిస్తూ, టీటీడీలో మేనేజ్‌మెంట్ ఆలస్యం వల్ల అన్యాయానికి గురైన అర్హులైన ఉద్యోగుల పరిస్థితిని కూడా ప్రభుత్వం మరియు టీటీడీ సానుకూలంగా పరిశీలించి, వారికి సైతం పాత పెన్షన్ విధానం అమలు చేయాలని చీర్ల కిరణ్ కోరారు. రాష్ట్రంలో ఇంకా సిపిస్ పరిధిలో ఉన్న ఉద్యోగుల సమస్యలను కూడా ప్రభుత్వం దశలవారీగా పరిష్కరించి, ఉద్యోగుల భవిష్యత్ భద్రతకు మరిన్ని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## మంగళంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ప్రారంభం

**చేతివృత్తులతోనే ఆర్థికాభివృద్ధి...**

**మహిళలు ఆర్థికంగా ఎదగాలి: ‘రాస్’ డైరెక్టర్ వి. నాగరాజు..**

**రేణిగుంట :** రాస్ జన శిక్షణ సంస్థాన్, తిరుపతి వారి ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం మంగళం నందు మహిళలకు మగ్గం వర్క్ (ఆర్య వర్క్) పై మూడు నెలల ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాస్ డైరెక్టర్ వి.నాగరాజు మరియు జన శిక్షణ సంస్థాన్ ప్రోగ్రాం ఆఫీసర్ బి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వి.నాగరాజు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతివృత్తులు నేర్చుకుని అభివృద్ధి చెందాలని తెలియజేశారు. నేటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కుటుంబంలో ప్రతి ఒక్కరూ పనిచేస్తూ ముందుకు సాగాలని తెలిపారు. అంతే కాకుండా జన శిక్షణ సంస్థాన్ నిర్వహించే వివిధ రకాల చేతి వృత్తుల పై శిక్షణ తీసుకోవాలని కోరారు. తరువాత బి . సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చేతివృత్తులతోపాటు ప్రతి మహిళ పొదుపు సంఘాల్లో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని. అలాగే రాస్ నిర్వహించే వివిధ కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వర్క్ నేర్చుకోవడానికి వచ్చినటువంటి మహిళలందరికీ ఉచితంగా ముడి సరుకుని అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ ఫీల్డ్ ఆఫీసర్ డి . నాగరాజు ,శ్రీదేవి ,క్లస్టర్ లీడర్లు వెంకటలక్ష్మి, నేర్పించే టీచర్ పి.లావణ్య మరియు 40 మంది మహిళలు పాల్గొన్నారు.

## హిజ్రాల వేధింపులు అరికట్టండి ఐకాసా నాయకులు

**ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ పట్టణంలో వ్యాపారులు హిజ్రాల ఆగడాలతో అల్లాడిపో తున్నారు.. ఆళ్లగడ్డ పట్టణంలోని టీబీ రోడ్డులోని ప్రధాన రహదారిలో ఉన్న దుకాణదారుల వద్ద సోమవారం నుండి గురువారం వరకు ప్రతిరోజు ఎవరో ఒకరు హిజ్రాలు రావడం డబ్బులు అడగడం ఇవ్వని వారిపై అసభ్య పదజాలంతో దూషించి వారికి అంగాంగ ప్రదర్శనలు చేయించడం లాంటివి చేస్తూ ఉండటంతో దుకాణదారులు బెంబేలెత్తిపో తున్నారు. అంతేకాక ద్విచక్ర వాహనదారులు ఆటోల వద్ద పట్టణ శివారులలోని మలుపుల వద్ద మాటు వేసి వాహనాలను ఆపి వారి వద్ద నుంచి కూడా దౌర్జన్యంగా డబ్బులను డిమాండ్ చేస్తున్నారని ఐకాసా నాయకులు పెన్నెం సుధాకర్, బీరువాళ్ళ భాషాలు తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలో వ్యాపారాలు చేసుకోవాలంటే వీళ్లకు నజరాణాలు ఇవ్వవలసి వస్తుందని అన్నారు. రౌడీలు, గుండాలను మించి హిజ్రాలు డబ్బులు వసూలు చేస్తున్నారని జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష మాలల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పెన్నెం సుధాకర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆళ్లగడ్డ పట్టణంలోని పోలీసు వారు హిజ్రాలపై కఠిన చర్యలు తీసు కోవాలని వారిని ఆళ్లగడ్డ పట్టణంలోనికి ప్రవేశించ కుండా నిషేధం విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, సభ్యుడు హుస్సేన్ భాష, వలి భాష, రాష్ట్ర మాలల సంక్షేమం మరియు అభివృద్ధి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సుధాకర్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఐటీ కారిడార్‌లో 5 ఎకరాల భూమికి హైడ్రా ఫెన్సింగ్

**రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా**

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్‌లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. సర్వే నంబరు 42లో మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే మార్గంలో అత్యంత విలువైన భూమిని కాజేయాలని కొంతమంది ప్రయత్నించారు. అక్కడ రెండు తాత్కాలిక షెడ్డులు వేసి ఒక గదిని కూడా నిర్మించారు. 5 ఎకరాల చుట్టూ రేకుల షీట్లతో ప్రహరీ కూడా నిర్మించే క్రమంలో హైడ్రాకు రెవెన్యూ శాఖ నుంచి ఫిర్యాదు అందింది. ఎన్నో ఏళ్లుగా ఈ భూమి తనదిగా చెబుతూ ఎవరినీ అటువైపు రానీయకుండా అడ్డుకుంటున్న పరిస్థితుల్లో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. రెండు తాత్కాలిక షెడ్డులతో పాటు.. నిర్మించిన గదితో పాటు ఫెన్సింగ్‌ను హైడ్రా తొలగించింది. మొత్తం ఆక్రమణలు తొలగించిన తర్వాత 5 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఈ భూమి విలువ దాదాపు రూ. వెయ్యికోట్ల వరకూ ఉంటుందని అంచనా.

## తెలంగాణ రక్షణ సేన నాయకులపై కాంగ్రెస్ నేతల దాడి

**ములుగు :** గోదావరిలో ఇసుక తవ్వకాలను పరిశీలించేందుకు ఏటూరునాగారం వెళ్లిన టీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నేతలు దాడికి దిగారు. క్వారీల వరకు వెళ్లకుండా అడ్డుకొని దాడి చేసారు. దాడికి పాల్పడిన వారు మంత్రి సీతక్క అనుచరులని టీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సీతమ్మ సాగర్ మల్టీ పర్పస్ ప్రాజెక్టు ముంపు పేరుతో ములుగు జిల్లా మంగపేట మండలం వాడగూడెంలో గోదావరి నదిలో భారీ ఎత్తున ఇసుక తవ్వకాలు జరగుతున్నాయి. తెలంగాణ రక్షణ సేన నాయకులు ఇసుక తవ్వకాలను పరిశీలించేందుకు బుధవారం మధ్యాహ్నం వెళ్లారు. టీఆర్ఎస్ నాయకులను అడ్డుకొని దాడికి తెగపడ్డ రు. వీడియోలు తీస్తున్న సెల్ ఫోన్లు లాక్కొని విసిరేసారు. గోదావరి నది నుంచి వెళ్లిపోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటామని హెచ్చరించారు.

## కోతుల దాడిలో మహిళకు గాయాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్లో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. విద్యానగర్లో నివాస ప్రాంతాల్లోకి చొరబడిన కోతుల గుంపు బీభత్సాన్ని సృష్టించాయి. ఈ కోతుల గుంపు స్థానికుల్లో భయాందోళనలు సృష్టిస్తోంది. తాజాగా మహిళపై ఒక్కసారిగా కోతుల గుంపు దాడి చేసింది. దాడిలో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన మహిళను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. తరచూ కాలనీల్లో సంచరిస్తున్న కోతుల గుంపులతో పిల్లలు, వృద్ధులు బయటకు రావాలంటేనే భయాందోళనలో వున్నారని స్థానికులు అంటున్నారు. కోతుల దాడులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని కాలనీవాసుల డిమాండ్. జీహెచ్ఎంసీ, అటవీ శాఖ అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేసారు. కోతులను పట్టుకుని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేసారు.

## బిజినెస్

# 300 నగరాలకు 'అమెజాన్ నౌ' విస్తరణ




**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా 300 నగరాలకు తన క్విక్ కామర్స్ సర్వీస్ 'అమెజాన్ నౌ'ను విస్తరించనున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఈ విస్తరణతో భారతదేశంలోనే అతిపెద్ద 'నిమిషాల్లో డెలివరీ' నెట్‌వర్క్‌ను నిర్మించాలన్న లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. ప్రారంభించినప్పటి నుంచి ప్రతి త్రైమాసికంలో అమెజాన్ నౌ ఆర్డర్లు రెట్టింపు అవుతున్నాయని, దీంతో ఇది అమెజాన్ ఇండియా చరిత్రలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ-కామర్స్ వ్యాపార విభాగంగా నిలిచిందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, పుణె, హైదరాబాద్, అమృత్‌సర్, కొచ్చి తదితర 15కు పైగా మెట్రో, నాన్-మెట్రో నగరాల్లో అమెజాన్ నౌ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే 5 కోట్లకు పైగా వినియోగదారులకు ఈ సేవ చేరువైంది. కిరాణా వస్తువులు, పండ్లు, కూరగాయలు, ఫ్రోజెన్ ఫుడ్, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు, ఫ్యాషన్, బ్యూటీ ఉత్పత్తులు, చిన్న గృహోపకరణాలు, కిచెన్ వస్తువులు తదితర వేలాది ఉత్పత్తులను నిమిషాల్లోనే వినియోగదారులకు అందిస్తోంది. భారత్ పర్యటనకు వచ్చిన కంపెనీ సీఈఓ ఆండీ జెస్సీ ముంబైలోని అమెజాన్ మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్‌ను సందర్శించారు. దేశవ్యాప్తంగా వినియోగదారుల అవసరాలను మరింత వేగంగా తీర్చేందుకు మైక్రో ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, అర్బన్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల నెట్‌వర్క్‌ను విస్తరించాలని అమెజాన్ యోచిస్తోంది. ప్రస్తుతం లక్షల సంఖ్యలో ఉత్పత్తులను అదే రోజు లేదా మరుసటి రోజు డెలివరీ చేయగల సామర్థ్యాన్ని సంస్థ కలిగి ఉందని వెల్లడించింది. ఇదే సందర్భంగా డెలివరీ అసోసియేట్‌ల సంక్షేమం కోసం 'సమ్మాన్' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా అమెజాన్ ప్రారంభించింది. ఇటీవల ప్రకటించిన 30 కోట్ల డాలర్ల పెట్టుబడిలో భాగాన్ని ఈ కార్యక్రమం విస్తరణకు వినియోగించనుంది. ఇందులో డెలివరీ సిబ్బంది పిల్లలకు విద్యా స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య, జీవిత బీమా, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రాప్యత, ఆర్థిక చేరిక కార్యక్రమాలు, రోడ్డు భద్రతా చర్యలు వంటి పలు ప్రయోజనాలు అందించనున్నారు. అలాగే ఈ ఏడాదిలో 'ఆశ్రయ్' విశ్రాంతి కేంద్రాల సంఖ్యను 250కు పెంచి, పరిశ్రమలోని అన్ని డెలివరీ అసోసియేట్‌లకు అందుబాటులో ఉంచనున్నట్లు అమెజాన్ వెల్లడించింది.

## 'టాటా' భారీ ప్లాన్:
# అయిదేళ్లలో రూ.40,000 కోట్ల పెట్టుబడి

**న్యూఢిల్లీ:** దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ (టీఎంపీవీ) వచ్చే అయిదేళ్లలో రూ.37,500 కోట్ల నుంచి రూ.40,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. 2031 ఆర్థిక సంవత్సరం (ఎఫ్‌వై31) నాటికి దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్లో 20 శాతం వాటాను సాధించడంతో పాటు వార్షిక విక్రయాలను ప్రస్తుత 6.4 లక్షల యూనిట్ల స్థాయి నుంచి 12 లక్షల యూనిట్లకు పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇన్వెస్టర్ల సమావేశంలో టాటా మోటార్స్ ప్యాసింజర్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో శైలేష్ చంద్ర ఈ వివరాలను వెల్లడించారు.

**ఆరు కొత్త మోడళ్లు.. ఉత్పత్తి సామర్థ్యం పెంపు**

కంపెనీ ప్రస్తుతం ఏడాదికి 9 లక్షల వాహనాల ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. రానున్న 2--3 ఏళ్లలో అదనంగా మరో 4 లక్షల యూనిట్ల సామర్థ్యాన్ని జోడించి మొత్తం ఉత్పత్తి సామర్థ్యాన్ని 13 లక్షల యూనిట్లకు పెంచనున్నట్లు శైలేష్ చంద్ర తెలిపారు. అలాగే ఎఫ్‌వై31 నాటికి ఆరు కొత్త మోడల్ శ్రేణులను మార్కెట్లోకి తీసుకురానుంది. దీంతో కంపెనీ మొత్తం మోడల్ శ్రేణుల సంఖ్య ప్రస్తుతం ఉన్న తొమ్మిది నుంచి 15కు చేరనుంది. అధిక వృద్ధి అవకాశాలు ఉన్న విభాగాలతో పాటు ఇప్పటివరకు ప్రవేశించని కొత్త ఈవీ విభాగాల్లోనూ ఈ మోడళ్లు అందుబాటులోకి రానున్నాయి.

**పోర్ట్‌ఫోలియోలో 30% ఈవీ వాటా లక్ష్యం**

భవిష్యత్తు అంతా మల?ిట--పవర్‌ట్రెయిన్ (ఈవీ, సీఎన్‌జీ, పెట్రోల్/డీజిల్) దేనని శైలేష్ చంద్ర స్పష్టం చేశారు. ఎఫ్‌వై31 నాటికి టాటా మోటార్స్ తన సొంత పోర్ట్‌ఫోలియోలో 30 శాతం ఈవీ భాగస్వామ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం 10 ఈవీ మోడళ్లను అందుబాటులోకి తీసుకురానుంది. రాబోయే రోజుల్లో కంపెనీ సాధించే



అదనపు విక్రయాల్లో ఈవీ, సీఎన్‌జీ వాహనాలదే కీలక పాత్ర కానుంది. "ఎఫ్‌వై20 నుంచి ఎఫ్‌వై26 మధ్య కంపెనీ మార్కెట్ వాటా 9 శాతం పాయింట్లు పెరిగిందని, ఎఫ్‌వై26 నుంచి ఎఫ్‌వై31 మధ్య మరో 5--6 శాతం పాయింట్ల వృద్ధితో 20 శాతం మార్కెట్ వాటాను చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని శైలేష్ చంద్ర తెలిపారు.

**ఆటో పరిశ్రమ అంచనాలు**

దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్ ఎఫ్‌వై26 లోని 47 లక్షల యూనిట్ల నుండి ఎఫ్‌వై31 నాటికి 64 లక్షల యూనిట్లకు పెరుగుతుందని శైలేష్ చంద్ర అంచనా వేశారు. కొనుగోలుదారుల ఆదాయాలు పెరగడం, ఆధునిక సాంకేతికత తోడవ్వడంతో ప్రస్తుతం ఉన్న కార్ల సగటు ధర రూ.11--12 లక్షల నుండి ఎఫ్‌వై 31 నాటికి రూ.15 లక్షలకు చేరనుందన్నారు. దేశీయంగా ఈవీ విక్రయాలు ఎఫ్‌వై31 నాటికి 10.11 లక్షల యూనిట్లకు (మొత్తం మార్కెట్లో 15--20% వాటా) చేరుకుంటాయని అభిప్రాయపడ్డారు. కాగా, గత ఆర్థిక సంవత్సరంలో 2.2 లక్షలుగా ఉన్న ఈవీ విక్రయాలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి 3.5 లక్షల యూనిట్లకు చేరుకోవచ్చని శైలేష్ చంద్ర తెలిపారు.

## భారీ లాభాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు..
# ఐటీ, బ్యాంకింగ్, రియల్టీ షేర్లలో బలంగా కొనుగోళ్లు

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ రియల్టీ రంగాల షేర్లలో బలమైన కొనుగోళ్లు జరగడంతో మార్కెట్లు లాభాల బాట పట్టాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, సెన్సెక్స్ 790.54 పాయింట్లు లాభపడి 76,991.22 వద్ద స్థిరపడింది. నిఫ్టీ (చీఱట్ఎ) 197.55 పాయింట్లు పెరిగి 24,021.65 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సెషన్ ఆరంభం నుంచే మార్కెట్లలో సానుకూల సెంటిమెంట్ కనిపించింది. కీలక రంగాల్లో ఇన్వెస్టర్లు షేర్లను కొనుగోలు చేయడంతో సూచీలు మంచి లాభాలను నమోదు చేశాయి. నిఫ్టీలో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, ట్రెంట్ షేర్లు అత్యధికంగా లాభపడి టాప్



గెయినర్స్‌గా నిలిచాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ రియల్టీ సూచీలు రెండు శాతానికిపైగా లాభపడి మార్కెట్ ర్యాలీని నడిపించాయి. నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ప్రైవేట్ బ్యాంక్ సూచీలు కూడా మంచి లాభాలను నమోదుచేశాయి. అయితే నిఫ్టీ ఆటో, నిఫ్టీ మెటల్ సూచీలు నష్టాలతో ముగిశాయి. లాభాల స్వీకరణ కారణంగా ఈ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. బ్రాడర్ మార్కెట్లలో నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.10 శాతం, స్మాల్‌క్యాప్ 0.39 శాతం స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. టెక్నికల్ నిపుణుల ప్రకారం.. నిఫ్టీకి 24,100 స్థాయివద్ద తక్షణ ప్రతిఘటన ఎదురవుతోంది. దీనిని అధిగమిస్తే బుల్లిష్ ట్రెండ్ కొనసాగి 24,200, ఆపై 24,400 స్థాయిలకు చేరే అవకాశం ఉంది. మరోవైపు 24,000 మార్క్ తక్షణ మద్దతుగా, 23,900-23,800 జోన్ కీలక సపోర్ట్‌గా పనిచేస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## వన్డే బ్యాటర్లలో గిల్‌కు రెండో ర్యాంక్..
# టెస్టు బౌలర్లలో బుమ్రాతో సమంగా హెన్రీ

**దుబాయ్:** మేటి వన్డే బ్యాటర్ల జాబితాను ఐసీసీ రిలీజ్ చేసింది. భారత కెప్టెన్ శుభమన్ గిల్ ఆ ర్యాంకుల్లో రెండో స్థానంలో నిలిచాడు. ఇక టెస్టు బౌలింగ్ ర్యాంకుల్లో టాప్ ప్లేస్‌లో ఉన్న జస్ప్రీత్ బుమ్రాకు సమంగా కివీస్ బౌలర్ మ్యాచ్ హెన్రీ వచ్చేశాడు. ఆ ఇద్దరూ ఇప్పుడూ టెస్టు బౌలింగ్ ర్యాంక్‌లో సమంగా ఉన్నారు. ఇక వన్డే బ్యాటింగ్‌లో కివీస్ బ్యాటర్ డారెల్ మిచెల్ తొలి స్థానంలో ఉన్నాడు. గిల్, మిచెల్ మధ్య 24 రేటింగ్ పాయింట్స్ తేడా ఉన్నది. ఇటీవల ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో గిల్ అద్భుతంగా రాణించాడు. దీంతో అతని ర్యాంకు మెరుగుపడింది. ఇక ఆఫ్ఘన్‌తో జరిగిన మూడో వన్డేలో అతనికి బ్యాటింగ్ రాలేదు. ఆ మ్యాచ్‌లో ఇండియా 9 వికెట్ల తేడాతో నెగ్గింది. ఇక రెండు వన్డేల్లో అతను 84, 154 రన్స్ స్కోరు చేశాడు. ఇషాన్ కిషణ్ 21 స్థానాలను దాటి ప్రస్తుతం 43వ ర్యాంక్‌కు చేరుకున్నది. వన్డే బౌలర్లలో అర్షదీప్ సింగ్ 22, ప్రసిద్ధ కృష్ణ 58, వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో ఉన్నారు. ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌లో ఆడని కోహ్లి ప్రస్తుతం మూడవ స్థానంలో ఉన్నాడు. ఇక రోహిత్ శర్మ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక టెస్టుల్లో కివీస్ బౌలర్ మ్యాట్ హెన్రీ దూసుకొస్తున్నాడు. బుమ్రాతో కలిసి అతను నెంబర్ వన్ స్థానాన్ని ఆక్రమించేశాడు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు.



సుమారు 36 ఏళ్ల తర్వాత మళ్లీ కివీస్ బౌలర్ టాప్ ర్యాంకులో నిలిచాడు. గతంలో జాక్ కోవ్, రిచర్డ్ హాడ్లీ ఆ అగ్రస్థానానికి చేరుకున్నారు. ఇంగ్లండ్‌తో జరిగిన రెండో టెస్టులో మ్యాట్ హెన్రీ 11 వికెట్లు తీసుకున్నాడు.

# మహిళా క్రికెట్‌కు భారీ బూస్ట్.. ఐసీసీ మార్గదర్శకాలపై సచిన్ హర్షం

మహిళా క్రికెటర్ల కోసం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రవేశపెట్టిన నూతన మార్గదర్శకాలపై క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ హర్షం వ్యక్తంచేశారు. ప్రసవానంతరం మహిళా క్రీడాకారిణులు తిరిగి మైదానంలోకి అడుగుపెట్టేందుకు రూపొందించిన ఈ నిబంధనలు, మహిళా క్రికెట్‌కు భారీ ఊతమని ఆయన అభివర్ణించారు. మాతృత్వం, వృత్తిగత కెరీర్‌ను సమన్వయం చేసుకునేందుకు ఈ మార్గదర్శకాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఐసీసీ తాజాగా 'రిటర్న్ టు ప్లే పోస్ట్-ప్రెగ్నెన్సీ గైడ్‌లైన్స్'ను విడుదల చేసింది. గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో, ప్రసవం తర్వాత క్రీడాకారిణుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరు దశల విధానాన్ని ఇందులో పొందుపరిచారు. ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రికెటర్ల కోసం ఒక నిర్దిష్ట కార్యాచరణను రూపొందించడం ఇదే తొలిసారి. మాతృత్వం కారణంగా ఏ క్రీడాకారిణి కూడా తన దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని కోల్పోకూడదనే ఉద్దేశంతోనే ఈ మార్గదర్శకాలను తీసుకొొచ్చినట్లు ఐసీసీ ఛైర్మన్ జై షా తెలిపారు. గతంలో చాలామంది క్రీడాకారిణులు కుటుంబ బాధ్యతల నిమిత్తం కెరీర్ మధ్యలోనే వీడ్కోలు పలకాల్సి వచ్చేది. ఈ నూతన విధానం ప్రతిభావంతులైన క్రీడాకా రిణులు ఆటలో సుదీర్ఘకాలం కొనసాగేందుకు తోడ్పడుతుందని ఆయన ఆకాంక్షించారు.



## స్పోర్ట్స్

### శతక్కొట్టిన హర్షిత్ చౌదరి.. బోణీ కొట్టిన వరంగల్



తెలంగాణ టీ20 లీగ్-2026 (టీజీ20)లో మూడో శతకం నమోదైంది. వరంగల్ వారియర్స్ ఓపెనర్ హర్షిత్ చౌదరి శతక్కొట్టాడు. ఖమ్మం ఏసెస్‌తో బుధవారం నాటి మ్యాచ్‌లో 48 బంతుల్లో హర్షిత్ వంద పరుగుల మార్కు అందుకున్నాడు. అతడి శతక ఇన్నింగ్స్‌లో తొ మ్మిది ఫోర్లు, ఆరు సిక్సర్లు ఉన్నాయి.

**వరంగల్‌కు తొలుత ఓటమి**


కాగా జూన్ 21న టీజీ20 లీగ్ మొదలైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వరంగల్ వారియర్స్ కెప్టెన్ అమన్ రావు లీగ్‌లో తొలి సెంచరీ నమోదు చేశాడు. ఉప్పల్ వేదికగా సోమవారం మెదక్ ఫాల్కన్స్‌పై 32 బంతుల్లోనే శతక్కొట్టాడు. తద్వారా లీగ్‌లో మొట్టమొదటి సెంచరీని తన పేరిట లిఖించుకున్నాడు ఈ కరీంనగర్ అబ్బాయి. అయితే, ఆ వెంటనే మెదక్ సారథి తిలక్ వర్మ కూడా సెంచరీ చేసి.. లీగ్‌లో రెండో శతకం నమోదు చేయడంతో పాటు.. వరంగల్‌పై తన జట్టుకు విజయం అందించాడు.

**ఖమ్మం స్కోరు 202**

తాజాగా తమ రెండో మ్యాచ్‌లో భాగంగా ఖమ్మం ఏసెస్‌ను ఎదుర్కొన్న వరంగల్.. టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో బ్యాటింగ్‌కు దిగిన ఖమ్మం 19.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌట్ అయింది. ఖమ్మం బ్యాటర్లలో మయాంక్ గుప్త (54), మికిల్ జైస్వాల్ (54) అర్ధ శతకాలతో రాణించారు.


**చెలరేగిన హర్షిత్.. వరంగల్ బోణీ**

వరంగల్ బౌలర్లలో మహ్మద్ అబ్దుల్ మాలిక్, అభిషేక్ చెరో మూడు వికెట్లు కూల్చగా.. క్రాంతి పల్లెపాటి రెండు, హుసేన్ ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన వరంగల్ ఆదిలోనే కెప్టెన్ అమన్‌రావు (7) వికెట్ కోల్పోగా.. మరో ఓపెనర్ హర్షిత్ చౌదరి శతకంతో చెలరేగాడు. మొత్తంగా 62 బంతులు ఎదుర్కొన్న హర్షిత్ పదకొండు ఫోర్లు, ఏడు సిక్సర్ల సాయంతో 121 పరుగులు చేశాడు. మిగిలిన వారిలో రిషికేత్ సిసోడియా (27) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశాడు. ఇక ఆఖరి వరకు అజేయంగా నిలిచి సిక్సర్‌తో వరంగల్‌ను విజయతీరాలకు చేర్చాడు హర్షిత్ చౌదరి. ఫలితంగా 18.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించిన వరంగల్.. ఖమ్మంపై ఐదు వికెట్ల తేడాతో (208-5) విజయం సాధించింది. ఇక సీజన్‌లో వరంగల్‌కు ఇదే తొలి గెలుపు. టీమిండియా స్టార్ మహ్మద్ సిరాజ్ వరంగల్ జట్టుతో పాటు స్టేడియానికి వచ్చినప్పటికీ.. అతడు విశ్రాంతి తీసుకున్నాడు. తదుపరి మ్యాచ్‌లో వరంగల్ తరఫున సిరాజ్ బరిలో దిగనున్నాడు.



# ‘మాట్లాడినా తప్పే, మౌనంగా ఉన్నా తప్పే’.. ట్రోలింగ్‌పై రజినీకాంత్ అసహనం!

తనపై జరుగుతున్న ట్రోలింగ్ గురించి అసహనం వ్యక్తం చేశాడు నటుడు సూపర్ స్టార్ రజనీకాంత్. తాజాగా చెన్నైలో జరిగిన ‘ధర్మన్’ సినిమా లాంచ్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన, బహిరంగంగా మాట్లాడాలంటే ఇప్పుడు భయంగా ఉందని చెప్పారు. తాను మాట్లాడినా సమస్యే, మౌనంగా ఉన్నా సమస్యే అవుతోందని రజినీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. వేదికపైకి మాట్లాడమని పిలిస్తే భయంగా ఉందని, ఎందుకంటే తాను మాట్లాడితే అది తనకు కాకపోయినా మీకు సమస్య అవుతుందని ఆయన అన్నారు. ఒకవేళ మౌనంగా ఉంటే మౌనంగా ఎందుకు ఉన్నాడు అని ఎగతాళి చేస్తారని చెప్పారు. అదే మాట్లాడితే ఇప్పుడు ఎందుకు మాట్లాడాడు, అసలు మాట్లాడకుండా ఉండాల్సింది అని విమర్శిస్తారని తెలిపారు. వీశీజఱవం ఇక చాలా ఏళ్ల తర్వాత తనకు ఒక విషయం అర్థమైందని, మనల్ని ఇష్టపడని వాళ్లకు మనం ఏం చేసినా నచ్చదని, ఇష్టపడేవాళ్లు మనం ఏం చేసినా నచ్చుతుందని అనుకోవడం మూర్ఖత్వమని రజినీ అన్నారు. ప్రతి ఒక్కరూ మనల్ని మెచ్చుకుంటారని ఆశించడం సరికాదని, జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఇక సినిమాల విషయానికి వస్తే, రజినీకాంత్ ‘ధర్మన్’ చిత్ర షూటింగ్ గురువారం నుంచి ప్రారంభించబోతున్నారు. ఈ సినిమాను కమల్ హాసన్ నిర్మిస్తుండగా అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహించబోతున్నాడు.






# బోనీ కపూర్ ఇంట పెళ్లి సందడి.. జాన్వీ అక్క వెడ్డింగ్ వేడుకలు ప్రారంభం

బాలీవుడ్‌లో మరో స్టార్ వెడ్డింగ్‌కు రంగం సిద్ధమైంది. ప్రముఖ నిర్మాత బోనీ కపూర్ కుటుంబంలో పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఆయన పెద్ద కుమార్తె అన్షులా కపూర్ వివాహ వేడుకలు ముంబైలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్ రోహన్ థక్కర్‌తో అన్షులా త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టనుండగా, ప్రస్తుతం ప్రీ వెడ్డింగ్ వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య సందడిగా సాగుతున్నాయి.గత ఏడాది న్యూయార్క్‌లో సన్నిహితుల సమక్షంలో నిశ్చితార్థం చేసుకున్న అన్షులా–రోహన్ జంట ఇప్పుడు జూలై 6న పెళ్లి పీటలెక్కబోతోంది. దీంతో కపూర్ కుటుంబంలో ఇప్పటికే పెళ్లి సందడి మొదలైంది. ఈ వివాహ వేడుకల తొలి కార్యక్రమంగా ముంబైలో సంప్రదాయబద్ధంగా ‘మాతా కీ చౌకీ’ పూజను నిర్వహించారు. వరుడు రోహన్ థక్కర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలో ఇరు కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను అన్షులా సోషల్ మీడియాలో పంచుకుంటూ, “ప్రేమ, కుటుంబం, దేవుని ఆశీస్సులతో మా కొత్త ప్రయాణం ప్రారంభమవుతోంది” అంటూ భావోద్వేగ పోస్ట్ చేసింది.అన్షులా పెళ్లి వేడుకల్లో అన్నయ్య అర్జున్ కపూర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు. తల్లి మోనా శౌరీ కపూర్ మరణం తర్వాత అన్షులాకు అర్జున్ కపూరే అండగా నిలిచారు. చెల్లెలి బాధ్యతలను తన భుజాలపై వేసుకుని కుటుంబానికి పెద్దగా వ్యవహరించిన అర్జున్, ఇప్పుడు ఆమె పెళ్లి ఏర్పాట్లను కూడా దగ్గరుండి చూసుకుంటున్నారు. ఒకప్పుడు బోనీ కపూర్ రెండో భార్య శ్రీదేవి కుమార్తెలైన జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లతో అర్జున్, అన్షులాల మధ్య పెద్దగా అనుబంధం లేదనే వార్తలు వినిపించేవి. అయితే శ్రీదేవి మరణం తర్వాత ఈ నలుగురు తోబుట్టువులు మరింత దగ్గరయ్యారు. ఇప్పుడు అన్షులా పెళ్లి వేడుకల్లో ఆ అనుబంధం స్పష్టంగా కనిపిస్తోంది.జాన్వీ కపూర్, ఖుషీ కపూర్‌లు పెళ్లి ఏర్పాట్లలో చురుకుగా పాల్గొంటూ అక్కకు అండగా నిలుస్తున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేస్తూ, డాన్సులు చేస్తూ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా మారారు. సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి ఒకే ఫ్రేమ్‌లో కనిపించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డిన్నర్ వేడుకకు సంజయ్ కపూర్, మహీప్ కపూర్‌తో పాటు కపూర్ కుటుంబ సభ్యులందరూ హాజరయ్యారు. బాలీవుడ్ నెక్స్ట్ జనరేషన్ సెలబ్రిటీలు కూడా ఈ వేడుకల్లో సందడి చేశారు.

# ‘వారణాసి’ షూట్‌కు బ్రేక్ ఇచ్చిన మహేష్ బాబు... జూలై నుంచి మళ్లీ సెట్స్‌లోకి!



సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘వారణాసి’పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. పాన్ వరల్డ్ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్న మహేష్ బాబు తాజాగా చిన్న విరామం తీసుకుని కుటుంబ సభ్యులతో కలిసి వెకేషన్‌కు వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. రీసెంట్‌గా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో మహేష్ బాబు తన భార్య నమ్రత, కుమారుడు గౌతమ్, కుమార్తె సితారలతో కలిసి కనిపించారు. ఎయిర్‌పోర్ట్‌లో కుటుంబంతో కలిసి కనిపించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ‘వారణాసి’ షూటింగ్‌కు మహేష్ బాబు తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు స్పష్టమైంది. సినీ వర్గాల సమాచారం ప్రకారం, మహేష్ బాబు జూలై 1, 2026 నుంచి మళ్లీ ‘వారణాసి’ షూటింగ్‌లో పాల్గొననున్నారని తెలుస్తోంది. వరుసగా నెలల తరబడి షూటింగ్‌లో పాల్గొన్న అనంతరం కుటుంబంతో కొంత సమయం గడపాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో మహేష్ బాబు పాత్రల గురించి వస్తున్న వార్తలు అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ సినిమాలో ఆయన ‘రుద్ర’ పాత్రలో కనిపించడమే కాకుండా, శ్రీరాముడి పాత్రలో కూడా ద్విపాత్రాభినయం చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్లు, అడ్వెంచర్ సన్నివేశాలు సినిమా ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక ఈ చిత్రంలో ‘మందాకిని’ పాత్రలో కనిపించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆమె పాత్ర కూడా కథలో కీలకంగా ఉండబోతుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత కె.ఎల్. నారాయణ నిర్మిస్తుండగా, ఎస్ఎస్ కార్తికేయ కూడా నిర్మాణ బాధ్యతల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సుమారు రూ.1300 కోట్లకు పైగా బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుంది. ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరాలు సమకూరుస్తుండగా, కథను విజయేంద్ర ప్రసాద్ అందిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు దేవా కట్టా సంభాషణలు రాస్తున్నారు. రాజమౌళి విజన్‌కు అనుగుణంగా అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ముఖ్యంగా ఈ చిత్రాన్ని పూర్తిగా ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నట్లు సమాచారం.

# రూ.100 కోట్లతో రాపో23

## రామ్ పోతినేని పాన్ ఇండియా ప్లాన్, టాప్ టీమ్ ఫిక్స్!

యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా రాపో23 చిత్రం తెరకెక్కబోతున్నట్లు సమాచారం. రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై నిర్మాత కృష్ణ పోతినేని ఎక్కడా రాజీ పడకుండా ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్నారు. రామ్ ఇమేజ్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లేలా ఈ ప్రాజెక్ట్‌ను అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ స్కేల్‌లో ప్లాన్ చేశారు. ఇప్పటివరకు రామ్ కెరీర్‌లో చేయని విధంగా యాక్షన్, ఎమోషన్, గ్రాండియర్ కలబోసిన కథాంశంతో ఈ సినిమా రూపొందుతోంది. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం కోసం ఏకంగా రూ.100 కోట్ల బడ్జెట్‌ను కేటాయించినట్లు తెలుస్తుంది. దీంతో టాలీవుడ్‌లోనే అత్యంత ఖరీదైన సినిమాల్లో ఒకటిగా రాపో23 నిలవనుంది. బడ్జెట్‌కే తగ్గట్టుగా ఈ సినిమా కోసం ఇండియన్ సినిమాలోని టాప్ టెక్నీషియన్స్‌ను రంగంలోకి దించబోతున్నారు. నేషనల్ అవార్డు గ్రహీత, స్టార్ సినిమాటోగ్రాఫర్ తిరు ఈ చిత్రానికి విజువల్స్ అందిస్తుండగా, హాలీవుడ్ రేంజ్ యాక్షన్‌కు కేరాఫ్ అడ్రస్ అయిన పీటర్ హెయిన్ హై వోల్టేజ్ ఫైట్ సీక్వెన్స్‌లను డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే పీటర్ హెయిన్ టీమ్‌తో భారీ యాక్షన్ బ్లాక్స్‌కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. ఇక ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్ ఆధ్వర్యంలో హైదరాబాద్ శివార్లలో భారీ సెట్స్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఒక సిటీ సెట్‌తో పాటు కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్ కోసం స్పెషల్ సెట్స్ వేస్తున్నారు. కళ్లు చెదిరే యాక్షన్ ఎపిసోడ్స్, రిచ్ ప్రొడక్షన్ డిజైన్, వరల్డ్ క్లాస్ టెక్నీషియన్స్ కలయికలో వస్తున్న రాపో23 రామ్ పోతినేని కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ చిత్రంలో నటించే ఇతర నటీనటులు, హీరోయిన్, మ్యూజిక్ డైరెక్టర్ వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉండగా, త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుంది.



# ‘ఛావా’ దర్శకుడి కొత్త ప్రయోగం.. శ్రద్ధ కపూర్ ‘ఈత’ టీజర్ విడుదల!

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘ఈత’ అధికారిక టీజర్ విడుదలైంది. ‘ఛావా’ చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ ఈ బయోపిక్ డ్రామాకు దర్శకత్వం వహిస్తున్నారు. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ జానపద, లావణి నృత్య కళాకారిణి విఠాబాయి నారాయణగాంకర్ జీవిత కథ ఆధారంగా ఈ సినిమా రూపొందుతోంది. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రణదీప్ హుడా కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా విడుదలైన టీజర్‌లో శ్రద్ధా కపూర్ మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. గర్భవతిగా ఉండి కూడా స్టేజ్ పై నృత్యం చేయడం, ప్రసవ వేదన అనుభవిస్తూనే కళ కోసం రంగస్థలంపైకి రావడం వంటి భావోద్వేగ సన్నివేశాలు టీజర్‌లో హైలైట్‌గా నిలిచాయి. ‘మంచంపై పడి చనిపోతే నన్ను ఒక నిస్సహాయురాలిగా గుర్తుంచుకుంటారు. అదే నృత్యం చేస్తూ చనిపోతే ఒక చరిత్రగా నిలిచిపోతాను’ అంటూ శ్రద్ధా కపూర్ చెప్పే డైలాగ్ రోమాలు నిక్కబొడుస్తున్నాయి. ఇక ఈ చిత్రం 2026 ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది. టీజర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది.



Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,